# పావగడలో మెహెర్ సంగీతలహరి

## సెప్టెంబరు 19.20వ తేదీలలో

కర్ణాటక మరియ ఆంధ్ర బోర్డర్స్‌లో ఉన్న పావగడ అనే గ్రామంలో (ఆంధ్ర హమీర్‌పూర్) సెప్టెంబరు 19.20వ తేదీలలో ఏర్పాటుచేసిన ప్రేమిక సహవాస్‌లో 50 మంది మహిళలచే ఒకేసారి ఒకే వేదికపై మెహెర్‌బాబా పాటలు పాడించాలని నిర్ణయించినట్లు శ్రీ శ్రీనిబాబు, చెన్నై ఒక ప్రకటనలో తెలిపారు.

హైదరాబాద్ నుండి శ్రీకాకుళం వరకు రాష్ట్రంలోని అన్ని బాబా సెంటర్ల నుండి మహిళా బాబా ప్రేమికులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలిసిందిగా శ్రీనిబాబు కోరారు. ఈ కార్యక్రమానికి ఎన్నిక కాబడిన వారు, రెండు లేక మూడు రిహార్సల్స్ నిమిత్తం విజయవాడ సెంటర్‌కు రావలసి వుంటుంది. మరిన్ని వివరాలకు -

. J. Sreeni Baba, Kalarajani School of Music , No.53, AVM Avenue 1st Main Road, Virugambakam, Chennai- 92, Ph: 09841195273, email- srinimusic@gmail.com సంప్రదించగలరు.



## పత్రిక సకాలంలో

మెహెర్‌బాబా మాసపత్రిక మీకు సకాలంలో రాకుంటే దయచేసి శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640, హైదరాబాద్‌లను సంప్రదించగలరు.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/ RNP/789/2009-11, Dt.07-01-2009



# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి : 8 సంచిక: 04 హైదరాబాద్ 2009 ఆగస్టు పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com** **వార్షిక సభ్యత్వం : రూ.100/-**



# జూబ్లీ బాబా సెంటర్‌లో విశేష సమావేశం

**సెప్టెంబరు 12, 13 తేదీలలో**

సెప్టెంబరు 12, 13 తేదీలలో హైదరాబాద్‌లోని జూబ్లీ సెంటర్‌లో అవతారుని విశేష సమావేశం నిర్వహిస్తున్నట్లు బాబా ప్రేమికులు శ్రీ నోరి మెహెర్‌చంద్ తెలిపారు. సెప్టెంబరు 12 సాయంత్రం 4 గంటల నుండి ఈ కార్యక్రమం మొదలవుతుందని శ్రీ మెహెర్‌చంద్ అన్నారు. 1954 సెప్టెంబరు 12 న మెహెర్‌బాబా అహ్మద్‌నగర్‌లోని వాడియా పార్కులో గొప్ప బహిరంగ దర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, భగవంతుడిని ఎలా ప్రేమించాలి. **(HOW TO LOVE GOD)** అవతారుని పిలుపు**(AVATAR's CALL )** అనే విషయాలపై బాబా ప్రత్యేక సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మెహెరాబాద్‌నుంచి బాబా ప్రేమికులు శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ, శ్రీమతి రాజశ్రీ మెహెర్‌నాథ్, శ్రీ దిగంబర్ గాడేకర్, శ్రీ ప్రతాప్ ఆహిర్, శ్రీ లక్ష్మీకాంత్ థాడే, శ్రీ దత్తూర్, అహ్మద్‌నగర్ బాబా సెంటర్ నుండి పలువురు బాబా భక్తులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారని మెహెర్‌చంద్ తెలిపారు. వీరిలో చాలామంది బాబావారి సందేశాన్ని ఆలకించినవారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం అని నోరి అన్నారు. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు.

# పావగడలో రెండ్రోజుల సహవాస్

## సెప్టెంబరు 19, 20 తేదీలలో

పావగడలో అవతార్ మెహెర్‌బాబా కేంద్రంలో సెప్టెంబరు 19, 20 తేదీలలో రెండ్రోజుల బాబా సహవాస్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు శ్రీ రాజా నాయుడు తెలిపారు.

కాగా, మెహెరాబాద్ నుండి శ్రీ జాల్ దస్తూర్, ప్రతాప్ ఆహిర్, శ్రీ లక్ష్మీకాంత్ థాడే, శ్రీ బి.రామక్రిష్ణయ్య, హైదరాబాద్, తదితరులు హాజరవుతున్నట్లు శ్రీ నాయుడు తెలిపారు.

బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని 18వ తేదీనుండి భోజన వసతి ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు. శ్రీ రాజానాయుడు(90, ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. డాక్టర్లు మీన మేషాలు లెక్కించారు. బాబా ప్రార్ధనల అనంతరం ఆయన తిరిగి తన పూర్తి ఆరోగ్యం పొందారని, పావగడలో చక్కని బాబా సహవాస్ ఏర్పాటు తన కోర్కెగా చెప్పినట్లు ఇటీవల పావగడ వెళ్ళిన శ్రీ పి.యస్.కె.శర్మ తెలియజేస్తున్నారు. ఈ సహవాస్‌లో భాగంగా గొప్ప సంగీత విభావరి శ్రీ శ్రీనిబాబు, చెన్నై ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు శ్రీ శర్మ తెలిపారు.





# బాబా సందేశం

**To get nearer and nearer to God, you have to get further and further away from 'I', 'My', 'Me' and 'Mine'.**

**భగవంతునికి చేరువ కావాలంటే 'నేను', 'నాయొక్క' 'నన్ను', 'నాది' అను వాటికి దూరంగా వుండాలి.**

**– మెహెర్‌బాబా**

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

# లోపలి పేజీలలో...

| | |
|---|---|
| 1. సంపాదకీయం | 5 |
| 2. రెంటాల సూర్యనారాయణమూర్తి | 6-15 |
| 3. నన్ను అన్ని వేళలా జ్ఞాపకం వుంచుకోండి | 16-17 |
| 4. ధర్మశాల 4వ వార్షికోత్సవము | 18-19 |
| 5. లార్డ్‌మెహెర్ | 20-25 |
| 6. బాబా ప్రేమ అందరి సొత్తు | 26-29 |
| 7. ప్రార్ధనలు - పూజలు | 30 |
| 8. మౌనం | 31 |
| 9. మెహెర్‌బాబా శతకము | 33 |
| 10. మా మాటలు | 34-35 |
| 11. బాటసారులు | 36-37 |
| 12. మౌనమే నీ దివ్య సంభాషణం | 38 |
| 13. జీవిత సభ్యులు మనవి | 39 |

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# పగడదిన్నె దశమ వార్షికోత్సవం

**అక్టోబర్ 24,25 తేదీలలో**

అవతార్ మెహెర్‌బాబా ఆధ్యాత్మిక కేంద్రం పగడదిన్నె క్యాంపు, సింధనూరు తాలూకా రాయచూరు జిల్లా కర్నాటక రాష్ట్రంలో అక్టోబర్ 24,25 తేదీలలో, శని,ఆదివారాలలో దశమ వార్షికోత్సవం, ప్రేమిక సహవాస్ జరుపుతున్నట్లు స్థానిక సెంటర్ కన్వీనరు శ్రీ వల్లూరి గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకోసం వల్లూరి గాంధీ (09379075070) పగడదిన్నె క్యాంపు, లేదా ఫోన్ నెంబర్లు - 09902131172, 09845064723 సంప్రదించగలరు. హైదరాబాద్ నుండి సింధనూరుకు (300 కి.మి.) అనేక ఆర్.టి.సి. బస్సులు వున్నాయి.. ఆంధ్ర ప్రాంతం వారికి అమరావతి ఎక్స్‌ప్రెస్‌లో బళ్ళారి రైల్వే స్టేషన్ చేరి బళ్లారి నుండి సింధనూరుకు బస్సు (100 కిమీ)లో చేరుకోగలరు.

# మిర్యాలగూడాలో అక్టోబర్ 6 -7 తేదీలలో

అవతార్ మెహెర్‌బాబా ప్రేమిక సహవాస్ - మిర్యాలగూడాలో అక్టోబర్ 6 మరియు 7వ తేదీలలో ఏర్పాటుచేసినట్లు శ్రీ గోపగాని నర్సయ్య తెలిపారు. ఈ సహవాస్‌లో ప్రత్యేకంగా - బాబాతో సహవాస్ భాగ్యం పొందినవారు తప్పక హాజరుకావలివల్సిందిగా శ్రీ గోపగాని కోరారు. 6-10-2009 ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ "చెన్నై శ్రీను బాబా మ్యూజిక్ స్కూల్ , మద్రాస్ , కేశవరావు గారు, నర్సరావుపేట, అవతార్ మెహెర్‌బాబా సెంటర్ కోఠి, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో - **ఏకాహం** నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.

# చోడవరం

విశాఖ జిల్లా చోడవరం అవతార్ మెహెర్‌బాబా సెంటరు ప్రేమికులు 10.07.09న మౌనదినం పురస్కరించుకొని ప్రియతముని బాబా సమాధి వద్ద మౌనం పాటించగా, 30 మంది బాబా ప్రేమికులు 9.07.2009 నుంచి 10.07.09 రాత్రి 12 వరకు 24 గంటలు మౌనం పాటించి యున్నారు. బాబా పేమాశీశ్శులు పొందియున్నారు. మా సెంటరుకు గతంలో అధ్యక్షులుగా పనిచేసిన సో॥ రేగులిగె సుబ్బారావుగారు బాబా గారిలో ఐక్యమైనరని తెలియజేసు కొనుచున్నాను. **- నర్సింహమూర్తి**





సంపాదకీయం

# " భాగ్య" నగరం

**"I like Hyderabad best". "It is a very great place both spiritually and materially. Its spiritual importance stems from ages past".**

ఈ మాటలన్నది సాక్షాత్తూ అవతారమూర్తి, ఈ యుగావతారుడైన మెహెర్‌బాబా. మెహెర్‌బాబా హైదరాబాద్‌ను 1951 మే నెలలో పర్యటించారు. ఆ సందర్భంలో తన పేమికులతో, **హైదరాబాద్** అంటే తనకెంతో ఇష్టం అన్నారు. ఆధ్యాత్మికంగా, ప్రాపంచిక విషయపరంగానూ హైదరాబాద్ చాలా ముఖ్యమైన నగరమని మెహెర్‌బాబా ప్రశంశించారు. జంటనగరాలలో బాబా అనేకమంది మస్తులను కలిసారు. ఆ సమయంలో బాబా జూబ్లీ హిల్సులోని నాటి నిజాం ఆస్థాన రాజోద్యోగి, నవాబ్ ఆలీ నవాజ్ జంగ్‌గారి ఇంటిలో (ఇంటి నం. 6-2-591)వున్నారు. 1951 జూన్ 28,29,30 తేదీలలో మెహెర్‌బాబా జూబ్లిహిల్సులోని ఈ బంగళాలో తాను ఎంపికచేసిన కొంతమంది ప్రేమికుతో ఒక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశాన్ని **DECLARATION OF THE GOD DETERMINED STEP** బాబాఅభివర్ణించారు. ఈ సమావేశంలో బాబా మండలివారితోపాటు, హమీర్‌పూర్‌నుంచి కేశవనారాయణ్ నిగం, పుకార్‌జీ, కలకత్తానుంచి ఏ.సి.ఎస్. చారి, అప్పట్లో మద్రాసులో వుంటున్న గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఆంధ్రాగా బాబావారిచే ప్రశంశలందుకున్న డాక్టర్ తోట ధనపతిరావ్ నాయుడు, ఇలా ఓ 50 మందిని ఆహ్వానించారు. 1951 ఆగష్టు మొదటి వారంలో బాబా మనోనాశ్ కార్యక్రమం చేపట్టేందుకు సరైన ప్రాంతంగా ఖోజాగూడాను మండలి సభ్యులు సో.ఏరుచ్ ఎంపిక చేశారు. ఖోజాగూడా కూడా జుబ్లీహిల్సుకు దగ్గర్లోనే వుంది. నేడు ఎందరో ఎక్కడెక్కడనుంచో హైదరాబాద్‌కు వచ్చినవారు ఖోజాగూడాలో బాబా వున్న గుహ ప్రాంతాన్ని దర్శిస్తున్నారు. మెహెర్‌బాబా హైదరాబాద్ - జూబ్లీహిల్సులలో నిర్వహించిన కార్యక్రమాల గురించి చెప్పాలంటే ఓ పెద్ద గ్రంథమే అవుతుంది. అంతటి పవిత్ర ప్రదేశంలో నేడు బాబా ప్రేమికులకోసం మన పెద్దలు ఎంతో శ్రమకోర్చి అత్యంత అందమైన బాబా సెంటర్‌ను బాబా ప్రేమికలోకం కోసం ఏర్పాటుచేశారు. ఇక్కడకు నిత్యంవచ్చిపోయే బాబా భక్తులకు సహకరించేలా స్థానిక బాబా ప్రేమికులు నెలలో కనీసం ఒకరోజు బాబా సెంటర్‌లో గడపాలనుకోవడం ముదావహం. ఇందుకు సంబంధించి మరిన్ని వివరాలు కోఠి బాబా సెంటర్‌నుంచి పొందొచ్చు. బాబా సెంటర్‌లో బాబా సన్నిధిలో ఒకరోజు గడపే అవకాశం కూడా అందరికీ దొరకదు. వీలున్నవారు ఈ విషయంపై తగిన దృష్టిసారించాలి. నగరానికి ఎవరు ఏ వేళప్పుడువచ్చినా జూబీ బాబా సెంటర్‌ను తప్పక దర్శించండి. అవతారుని ఆశీశ్శులు అందుకోండి.

# సేవానిరతుడు - రెంటాలవారు

*-ఎ. జనార్ధనరావు, నిజామాబాద్*

**"స్వార్థ రహితమౌ ప్రేమ, దైనందిన స్వకీయ ధర్మం,**

**నిష్కామ సేవ, మనసార ప్రేమతో ఆచరించుచుండు"**

బాబ్జి వ్రాసిన ఈ పాటకు అరుదైన ప్రతిక సోదరులు శ్రీ రెంటాల సూర్యనారాయణమూర్తిగారు.



" Still more, I am here for those who, having surrendered all, never give another thought to their surrender. All those are mine who are prepared to renounce even the very thought of their renunciation and who, keeping constant vigil in the midst of intense activity, await their turn to lay down their lives for the cause of truth at a glance from me. Those who have indomitable courage to face cheerfully the worst calamities, who have unshakable faith in me and are eager to fulfill my slightest wish at the cost of their own happiness and comfort-these indeed truly love me.

బాబా ఈ మాటలకు ఉదాహరణంగా నిలచిన వారిలో సోదరలు మూర్తి గారు అగ్రగణ్యులు. మూర్తి గారు తూర్పుగోదావరి జిల్లాలోని శ్రీ రంగపట్నం గ్రామానికి చెందినవారు. వారి తండ్రి శ్రీ రెంటాల గంగ రాజు గారు, తల్లి సీతమ్మ. 1920 ప్రాంతంలోనే బనారస్ హిందూ యూనివర్సిటి నుండి మెట్రికులేషన్ పాస్ అయి వుండి కూడ ఎటువంటి ఉద్యోగము, ప్రాపంచిక వ్యాపకము లేకుండా నిరంతరము సూర్యోపాసన చేస్తూ భగవదాన్వేషణలో జీవితం గడిపారు శ్రీ రెంటాల గంగరాజుగారు. వారికి అన్ని విధాల తగిన భార్య వారి సతీమణి శ్రీమతి సీతమ్మగారు. వీరి సంతానమే శ్రీ రెంటాల సూర్యనారాయణ మూర్తి గారు, శ్రీమతి కనకరత్నం.

తండ్రిగారి అడుగుజాడల్లో నడిచి కోటానుకోట్లలో ఏ ఒక్కరికో సాధ్యమయ్యే అవతారునితో అనుబంధం నోచుకొని, ఆయన కార్యక్రమంలో ఆణిముత్యంగా నిలిచే నిరుపమానమైన సేవ చేసి తండ్రిని మించిన తనయుడిగా, ఒక నిస్వార్థ కార్యకర్తగా మెహెర్‌బాబా చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయారు సోదరులు శ్రీ రెంటాల వారు.





1960లో మొట్టమొదటి బాబా ప్రేమిక సహవాస్, శ్రీ రంగపట్నం సెంటర్, నిజామాబాద్ సెంటర్, కన్‌కల్ సెంటర్, హైదరాబాద్ జూబ్లీసెంటర్, మెహెర్‌నగర్ హౌజింగ్ సొసైటీలు–మొదలగునవి ఆయన నిస్వార్థ ప్రేమకి, సేవా నిరతికి తార్కణంగా ఎల్లకాలము నిలిచిపోతాయి.

కంటికి కనపడే ఈ స్థూల రూపాలు ఒకవైపైతే ఆయన అప్రతిహతమైన నిస్వార్థ ప్రేమకు ప్రభావితులై ఎందరెందరో తమ జీవిత విధానాన్ని మార్చుకొని అవతారుని సేవించాలని కంకణం కట్టుకున్నవారు మరోవైపు. స్వచ్ఛమైన స్ఫటికంలాంటి వ్యక్తిత్వముతో ఆయన అవతార్ మెహెర్‌బాబా సేవలో ఒక విశిష్టమైన పనిముట్టుగా బాబాకి ఉపయోగపడ్డారు. అవతారుని రాకను ఎందరెందరికో తెలిపి వారి హృదయాల్లో దివ్యప్రేమ ప్రజ్వలింపచేసిన ఘటనలు కోకొల్లలు. వాటిలో తాండూరి శంకరయ్య ఉదంతం మరువలేని సంఘటన.

**తాండూరి శంకరయ్య ఉదంతం–** 1965లో బాబా పూనాలో 1 మే నుండి 4 మే వరకు ఇచ్చిన దర్శనం చివరిది. సో॥ మూర్తి గారు అలుపెరుగకుండా బాబా దర్శనం గూర్చి నిజామాబాద్‌లో రోజుల తరబడి ఇంటింటికి తిరిగివెళ్ళి చెప్పారు. ఎంతోమందిని పూనా నగరానికి బాబా దర్శనార్థం వచ్చేలా చేశారు.

చివరకి పూనా వెళ్ళవలసిన రోజు రానేవచ్చింది. ఆ రోజు రాత్రి 10 గంటలకు అజంతా ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం. ఉదయాన్నే లేచి ఇంకా ఎంత ఎక్కువైతే అంత ఎక్కువ మందితో బాబా దర్శనం చేయించాలనే తపనతో తన సైకిల్ మీద ఊళ్ళోకి బయలుదేరారు మూర్తిగారు. కొద్దిదూరం వెళ్ళగానే బక్క పల్చగా, ధోతి కట్టుకొని కోటుతో, తలపైన టోపితో ఒక అగంతకుడు ఎదురయ్యాడు. తనకేమాత్రం పరిచయం లేకున్న సైకిల్ ఆపి అతని దగ్గరికి వెళ్ళి "మీరు భగవంతున్ని చూడదలిచారా?" అని అడిగారు మూర్తి గారు. తెల్లబోయి నోటమాట రాకుండ చూస్తూండి పోయాడా వ్యక్తి. కొంత సేపటికి తేరుకొని "తప్పకుండా" అని అన్నాడు ఆ వ్యక్తి. "అయితే ఈ రోజు రాత్రి అజంతా ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణానికి సిద్ధమై స్టేషన్‌కి రాగలరు" అని మూర్తిగారు అన్నారు. కాని ఆ వ్యక్తి మాట్లాడకుండా నిలబడిపోయాడు. అతని బాధగ్రహించి డబ్బుకు వెనకాడవద్దనీ, రాత్రి బుకింగ్ ఆఫీసు దగ్గర టికెట్ కొని వేచి ఉంటాననీ, తప్పక రావాలని చెప్పి ముందుకు వెళ్ళిపోయారు మూర్తిగారు.

ఆ ఆగంతకుడు శ్రీ తాండూరి శంకరయ్య. తాండూరు నుండి నిజామాబాద్‌లోని వ్యాపారులకు కమీషన్ పైన నాపరాళ్ళు సప్లై చేసే చిన్న వ్యాపారి. చాలా కష్టంగా జీవితం నెట్టుకవస్తున్న సాదా సీదా మనిషి, ఆయనకు అనవసరమైన అనుమానాలేవి రాలేదు. బాబా భగవంతుడా? కాదా అనే సంశయమూ లేదు. కాని వేరే వ్యక్తి డబ్బుతో బాబా

దర్శనం చేసుకోవడం కష్టంగా తోచింది. సుమారు 12 సంవత్సరాలుగా ఒక వ్యాపారి పాత పద్దు తీర్చకుండా ఇదిగో ఇప్పుడు అదిగో అప్పుడు అని ఎగ్గొట్టుతున్నాడు.

“బాబా భగవంతుడని అంటున్నారు.

మరి బాబా తలుచుకొంటె ఆ డబ్బు బాబా తనకి ఇప్పిస్తాడని” ఆశించి ఆ ముస్లిం వ్యాపారి దగ్గరకి వెళ్ళాడు శంకరయ్య.. ఆశ్చర్యంగా ఆ వ్యాపారి వడ్డీతో సహా అణా పైసలు లెక్కకట్టి డబ్బు ఇచ్చేశాడు. శంకరయ్య ఆనందానికి అవధులు లేవు. టికెట్టు కొనుక్కొని అందరితో పాటు బాబా దర్శనార్థం రైలు ఎక్కాడు.

ఇక పూనాలో బాబా దర్శనం– క్యూ వడివడిగా కదలుతోంది. తోటివారందరు అందమైన పూలహారాలతో బాబా దర్శనానికి వెళ్ళుతున్నారు. బొటాబొటి డబ్బుతో వచ్చాడు కనుక పూల దండ కొనలేదు శంకరయ్య. తాను బాబాకు అర్పించడానికి ఏమి తేలేదని లోలోనే దుఃఖ పడుతున్నాడు.

చివరకి శంకరయ్య వంతు వచ్చింది. బాబా హఠాత్తుగా క్యూని నిలిపేశారు. శంకరయ్య వంక ఆనందంగా చూస్తూ “ఎంత అందమైన ఆత్మ” అని తన శిష్యులతో సౌంజ్ఞ చేసి చెప్పారు. శంకరయ్య చెక్కిళ్ళనీ ప్రేమతో నిమిరి తన మెడలోని హారాన్ని తీసి శంకరయ్య మెడలో వేశారు. ఆనందంతో శంకరయ్య కళ్ళు అశ్రువులతో నిండిపోయాయి. ఆ సన్నివేశం అపురూపమైనది. అందరూ ఆనందించారు. మూర్తి గారి వొళ్ళు పులకరించిపోయింది. ఆ విధంగా శంకరయ్య జన్మతరించింది.

శంకరయ్యలాంటి ప్రేమికులెందరో మూర్తి గారిచే ప్రభావితులై బాబా సేవలో తరించారు. మూర్తి గారి జీవితమంతా ఈలాంటి సంఘటనలతో కూడుకొని చివరి వరకు బాబా సేవలో హారతి కర్పూరంలాగా వెలుగునిస్తూ గడిచిపోయింది.

31 మార్చి 2001 నాడు ప్రాతఃకాలం 5 గంటలకు బాబా నామం చేస్తూ శాశ్వతంగా బాబాలో లీనమైయ్యారు మూర్తి గారు. ఆయన జీవితం రాబోయే తరాలకు ఒక దివ్వెగా సదానిలిచిపోతుంది.

**2009 జూలై సంచికలో శ్రీ రెంటాల సూర్యనారాయణమూర్తిగారి గురించి సవివరంగా రాసి పంపినవారు శ్రీ బి. రామక్రిష్ణయ్య, హైదరాబాద్. గత నెల సంచికలో రచయిత పేరు ప్రచురించలేక పోయినందుకు చింతిస్తున్నాం.**







మెహెర్‌బాబాతో రెంటాల బృందం.

# రెంటాలతో మా పరిచయం

**– శ్రీ పి.యస్.కె. శర్మ, హైదరాబాద్**

చిరకాలంగా బాబా పరిధిలో ఉన్న ప్రేమికుల్లో శ్రీ రెంటాల సూర్యనారాయణమూర్తి గారు బాబా నామ వ్యాప్తికి ఎనలేని కృషిచేశారు. 1965 నుండి నాకు శ్రీ మూర్తిగారితో పరిచయముంది.

శ్రీ ఏడిద సత్తిరాజు, కాకినాడవారి ద్వారా 1953లో శ్రీ మూర్తిగారు బాబాని దర్శించారు. ఆ తర్వాత ఎల్.ఐ.సి. డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా నిజామాబాదు వచ్చి బాబా నామవ్యాప్తికి విశేష కృషి చేశారు. వీరి అక్కయ్య శ్రీమతి కనకమ్మగారు, బొంబాయిలోని పరేల్ సెంటరు నిర్వహించేవారు. ప్రస్తుతం ఆరంగాంలో బాబా సెంటరు నిర్మించి అక్కడే ఉంటున్నారు. కనకమ్మగారి భర్తను **రావుకాకా** అని పిలిచేవారు. ఆయన బాబాలోలీనమైనప్పుడు బాబా మండలి సభ్యులు సో॥ ఏరుచ్ స్వయంగా ఆయన అంత్యక్రియలు చేశారు. నిజామాబాద్ సెంటర్ సభ్యులైన శ్రీ యం.ఆర్.కె.శర్మ, శ్రీ ఎ. నారాయణరావు, శ్రీ కల్యాణరావు జోషి, శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ పృద్వీరాజ్‌లతో పాటు మరెందరో నిజామాబాద్ బాబా ప్రేమికులు చాలామంది శ్రీ రెంటాల వారి ద్వారానే బాబా పరిధిలోకి రాగల్గారు.

నేను కూడా రెంటాల వారి వల్లనే బాబా పరిధిలోకి రాగల్గాను.

మెహెరుని కార్యక్రమాలు– చేసేటప్పుడు **'పంక్చ్యుయాలిటీ'**– సమయపాలన ముఖ్యమనేవారాయన. ఏదైనా తేడావస్తే ఆయనకు మహా కోపం వచ్చేది.

ఒకసారి 1968 సంవత్సరంలో నిజామాబాదులో బాబావారి 74వ జన్మదినోత్సవాలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా ఒక రోజున రాత్రి 8.30 వరకు భజన కొనసాగించారు. కార్యక్రమం ముగిశాక, ఇంతమంది "స్త్రీలు, పిల్లలు, వృద్ధులు – వారి ఇళ్ళకు ఎలా వెళతారు? వాళ్ళు ఎంత యిబ్బంది పడతారు. అందుకు ఎవరు బాధ్యులు? అని గట్టిగా కార్యక్రమ నిర్వాహకులపై మండిపడ్డారు.

అలాగే బాబాకు ఆరతి ఇచ్చాక, లోకాభిరామాయణం మానివేసి నేరుగా మీమీ ఇళ్ళకు వెళ్ళాలని ఆయన సూచించేవారు. బాబా ప్రేమను నేరుగా మీ ఇళ్ళకు తీసుకెళ్ళమని ఆయన అనేవారు.అప్పులు చేసి, చందాలు, విరాళాలు ఆశించి బాబా కార్యక్రమాలు ఏవీచేపట్టవద్దని హెచ్చరించేవారాయన.





బాబా పని చేసినామని ఢాంభికాలు పలకవద్దని పదే పదే చెప్పేవారు. శ్రీ రెంటాల సూర్యనారాయణమూర్తిగారు బాబా ప్రేమికులందరితో చాలా ప్రేమగా, ఆప్యాయంగా ఉండేవారు.

ఇది 1966 నాటి మాట.

అప్పటి మా నిజామాబాద్ బృందంలో అందరం రమారమిన 30–40 సంవత్సరాల నడిమి వయస్సులో వున్నాం. ఐతే మాలో, ఆ రోజుల్లో కోపిష్టివాళ్ళుగా పురుషోత్తమరావు, ఎమ్.ఆర్.కె., పి.ఎస్.కె.శర్మ, శాంతమూర్తులుగా – బూర్గుల రామకృష్ణయ్య, జోషి నారాయణరావు, అల్లరిగా పృద్వీరాజ్, కాశీనాధ్, పి.యస్.కె. శర్మ వుండేవాళ్ళం. అయినా శ్రీ రెంటాలవారి ముందుకొస్తే మాత్రం నిశ్శబ్దంగా వుండేవారం.

ఆయన వ్యక్తిత్వం అలాంటిది.

## "జహా కల్పనా"

శ్రీ రెంటాలకు – పూనేబాబా సెంటర్ ప్రేమికులు శ్రీ మధుసూధన్ రచించి గానం చేసిన బాబా ఆరతి "జహా కల్పనా" అంటే ఎంతో ఇష్టం. ఆ ఆరతిని గ్రాం ఫోన్ రికార్డు చేయించాలని శ్రీ రెంటాల తన సొంతవూరు శ్రీరంగపట్నంలోవున్న కొంత భూమిని మూడు వేల రూపాయలకు అమ్మివేసి, ఆ డబ్బుతో పూనేవెళ్ళి శ్రీ మధుసూధన్ ఆయన భార్య శ్రీమతి సుభద్రలతో బాబా ఆరతి పాడించి, ఆ పాటను ఎంతో మధురంగా గ్రామఫోను రికార్డు చేయించారు.

ఆ తర్వాత ఆ గ్రామఫోను రికార్డును బాబా కార్యదర్శి, శ్రీ ఆదీ కే ఇరానీకి కాంప్లిమెంటరీ కాపీగా యిచ్చారు. ఆదీజీ ఆ రికార్డును బాబాకు వినిపించారు.

అంతా ఆలకించిన అవతారుడు, ఈ గ్రాంఫోన్ రికార్డు ఎక్కడిది?గ్రామఫోను రికార్డు అని ఆదీని అడిగితే, **"శ్రీ రంగపట్నం"** పేరుతో శ్రీ రెంటాల పూనేలో రికార్డు చేయించిన వైనం అంతా వివరించారు.

బాబా ఏం చేశారో తెలుసాండి– రికార్డింగ్‌కై శ్రీ రెంటాల ఖర్చు పెట్టిన మూడు వేల రూపాయలు ఇచ్చివేసి, కాపీరైటు అడిగి తీసుకోమని ఆదిజీని బాబా ఆదేశించారు.

అవతారునికి అవగతం కాని విషయాలు ఏముంటాయని రెంటాల తరచు చెప్పేవారు.

'శ్రీరంగపట్నం' పేరుతో 78 ఆర్.పి.ఎమ్. గ్రాంఫోన్ రికార్డు, అప్పట్లో దాని ఖరీదు ఆరు రూపాయలు. ఆరోజుల్లో నేను తీసుకున్న ఆ గ్రాంఫోన్ రికార్డు నాదగ్గర ఇంకా పదిలంగా, భద్రంగా వుంది.

**గుప్పు గుప్పున సిగార్‌లు**

మెహెర్‌బాబా పరిధిలోకి రాకపూర్వం శ్రీ రెంటాల సూర్యనారాయణమూర్తిగారు గొప్ప చెయిన్ స్మోకర్. సిగరెట్ మీద సిగరెట్ గుప్పు గుప్పున త్రాగేవారు. శ్రీ రెంటాల వారి తండ్రికూడా, నీ చేత సిగరెట్లు మాన్పించడం నావల్ల కాదు. ఆ దేవుడే దిగి వచ్చి నిన్ను ఆ దురలవాటు నుంచి తప్పించాలి" అనేవారు.

ఐతే బాబా పరిధిలోకి వచ్చిన శ్రీ రెంటాల, మెహెరాబాద్‌లో ధుని వెలిగించిన రోజున, ఇకపై సిగరెట్ తాకను– అని చెప్పి, **'ధుని'లో** ఒక సమిధను అర్పించారు. ఆ తర్వాత ఆ దురలవాటును మరి దరికి రానీయలేదు శ్రీ రెంటాల.

31.01.1969న, బాబా సమాధి అయినట్లు సమాచారం వచ్చింది.

ఆర్.ఎస్.ఎన్. మమ్ములందర్నీ ఓ 30–40 మందిని 1969 జనవరి 31 రాత్రి మెహెరాబాద్‌కు తీసుకెళ్ళారు. మెహెరాబాద్‌లో ఫిబ్రవరి 7 దాకా వుండి, తిరిగి నిజామాబాద్‌కు వచ్చాం. తిరిగి మే నెలలో గురుప్రసాద్‌కు 4 బస్సుల్లో నిజామాబాద్ నుండి బాబా ప్రేమికులను పూనేకు శ్రీ రెంటాల తీసుకువెళ్ళారు.

1970 జనవరి 31 – అవతారుని తొలి అమరతిథికి , నిజామాబాద్ నుండి రెండు బస్సుల్లో బాబా ప్రేమికులను శ్రీ రెంటాల మెహెరాబాద్‌కు తీసుకెళ్ళారు. ఆయన నిజామాబాద్‌లో అనేక సహవాస్‌లు నిర్వహించారు.

నిజామాబాదు సెంటర్ నిర్మాణం అయిన తర్వాత, కంకల్, కామారెడ్డి, వర్ని, రామాయణం పేట, జూబ్లీ సెంటర్ ఏర్పాట్లలో శ్రీ రెంటాల ఎంతగానో చొరవ చూపారు.

**వ్యక్తిగత పరిచయం**

1964 నుండి 1971 వరకు నిజామాబాద్‌లో నేను రాష్ట్ర సమాచారశాఖ, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేశాను. ఎల్.ఐ.సిలో పనిచేసే శ్రీ మారుతీరావు అనే స్నేహితుడు నన్ను శ్రీ రెంటాలవారికి పరిచయంచేశాడు. ఆయనకి మచిలీపట్నం బదిలీపై వెళ్తూ, నన్ను శ్రీ రెంటాల సూర్యనారాయణ మూర్తి గారింటికి తీసుకెళ్ళాడు. మేం తిరిగి వెళ్తుంటే, శ్రీ రెంటాల మా మారుతిరావుకి ఒక పుస్తకం, నాకు బాబా ఫోటో యిచ్చారు. బాబా గురించి ఆయన నాతో ఏమీ చెప్పలేదు. బాబా ఫోటోని ఫ్రేం కట్టించమని మాత్రం అన్నారు. ఆ ఫోటో మా ఇంట్లో గత 42 సంవత్సరాలుగా వుంది.

ఆ తర్వాత బాబా పుస్తకాలు చాలా చదివాను. శ్రీ రెంటాలతో కల్సి చాలాసార్లు హైదరాబాద్ మరి ఇతర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన బాబా సహవాస్‌లకు వెళ్ళాను. ఆయన ఎందరో బాబా ప్రేమికులకు పరిచయం చేశారు.



]



శ్రీ నోరి ప్రకాశ్‌రావు, శ్రీమతి నోరి సీతమ్మగారు, మల్లాది సుశీల, శ్రీమతి పందిరి జగదాంబ, స్వామి సత్య ప్రకాశ్ ఉదాశీన్, ఇలా పలువురి పెద్దల పరిచయాలతో నేను నాకు తెలియకుండానే అవతారుని ప్రేమలో పడ్డాను. బాబావారి కొంగు దొరికింది. 1969 జనవరిలో బాబా సమాధి అయినపుడు, నేను మెహెరాబాద్‌లో ఫిబ్రవరి 7 దాకా అంటే ఏడు రోజులు బాబా సమాధి దగ్గరే వున్నాను. ఆ ఏడ్రోజుల్లో దాదాపు ప్రతిరోజు తెల్లవారుఝామున బాబా సమాధిని శుభ్రంచేసే అవకాశం డా॥ భరూచా నాకు యిచ్చారు. ఒక సందర్భంలో నిజామాబాదులో ఏర్పాటుచేసిన బాబా సహవాస్ కార్యక్రమంలో పాల్గొనేందుకై వచ్చిన పూనే బాబా ప్రేమికులు శ్రీ మధుసూధన్– సుభద్రలకు 4 రోజులు పాటు మా యింట్లో ఆతిధ్యం ఇచ్చే అవకాశం శ్రీ రెంటాల కల్పించారు. 1970 నవంబర్‌లో, శ్రీ రెంటాల మమ్ముల్ని హమీర్‌పూర్ తీసుకెళ్ళారు. మాలో అందరికీ శ్రీ మూర్తిగారంటే ప్రేమతో కూడిన భయం వుండేది. నాకు భయం తెలిసేదికాదు. ఆయన్ని నవ్విస్తూ ఉండేవాన్ని. నిజామాబాద్ సెంటర్– కార్యదర్శి శ్రీ ఎ. జనార్థన్‌రావుని శ్రీ రెంటాల తన సొంత కొడుకు కంటే ఎక్కువగా ప్రేమించేవారు. జనార్థన్ కూడా ఆయనపట్ల అంతే ఆప్యాయత అనురాగంతో వున్నారు. వారిఇద్దరిది జన్మ–జన్మల సంబంధం అని నా నమ్మకం. శ్రీ రెంటాల బాబా ప్రేమ సిద్ధాంతాలను కడదాకా ఆచరణలో అనుసరించిన ఆదర్శప్రాయుడు. మనందరికీ ప్రాతస్మరణీయులు.

# నిజామాబాద్‌లో ప్రేమిక సహవాస్

## 2009 డిశెంబరు 5,6 తేదీలలో...

నిజామాబాద్ సెంటర్ 37వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా 2009 డిశెంబరు 5,6 తేదీలలో ప్రేమిక సహవాస్ ఏర్పాటుచేసినట్లు శ్రీ ఏ. జనార్ధనరావు ( 9908785774) ఒక ప్రకటనలో తెలిపారు. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు. బాబా సెంటర్లనుండి పాల్గొనువారు ఎందరు స్త్రీలు,పురుషులు హాజరవుతున్నారో విడివిడిగా రాసి 31.10.2009లోగా తగిన ఏర్పాట్లు చేపట్టడానికై ఆ వివరాలు పంపవల్సిందిగా కోరారు. డిశంబరు 4 సాయంత్రం నుండి డిశంబరు 6. రాత్రి 8 గంటలదాకా భోజన వసతి సౌకర్యాలు ఉచితంగా ఏర్పాటుచేశామని స్థానిక బాబా సెంటర్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు నిజామాబాద్ బాబా సెంటర్, ఎల్లమ్మ గుట్ట, నిజామాబాద్ – 503 001. ఫోన్. 99087 85774 సంప్రదించగలరు.

# శ్రీ రెంటాలతో మా పరిచయం

**- శ్రీ బి. క్రిష్ణయ్య, హైదరాబాద్**

అవతార్ మెహెర్‌బాబా గారి ప్రేమికులలో మొట్టమొదటగా నేను చూసింది ఇద్దరే ఇద్దరిని. వారిలో ఒకరు శ్రీ రెంటాలగారు.

రెండవవారు, శ్రీరామా రైస్ మిల్, నిజామాబాద్ యజమాని – శ్రీ రాంచెందరుగారు. శ్రీ రాంచందర్‌తో నాకు స్నేహం చాలా రోజులుగా వుంది. కానీ, ఆయన "బాబా" ప్రేమికులని తెలియదు. ఇకపోతే శ్రీ రెంటాలవారి గురించి నాకు ఏమీ తెలియదు.

శ్రీ రాంచెందరు నాకు రెంటాలవార్ని పరిచయం చేశారు.

అలా పరిచయం చేస్తూ, వీరు గొప్ప మెహెర్‌బాబా ప్రేమికులని, నిజామాబాదు సెంటరుకు అధ్యక్షులు అని పరిచయం చేశారు. శ్రీ రెంటాల నాకు ఒక ప్రేమ పూరితమైన గొప్ప ఆలింగనాన్ని ఇచ్చారు. ఆ ఆలింగనంలో "ప్రేమ" తొణికిసలాడింది. ఆయన కళ్ళలో ఏదో ఆప్యాయత, అనురాగం నాకు కొట్చొచ్చినట్లు కనబడింది. జై మెహెర్‌బాబాబా" అని వారి నోటినుండే – నేను మొదటిసారిగా విన్నాను. అప్పటిదాకా మెహెర్‌బాబా అంటే ఎవరో నాకు తెలియదు. ఇదంతా 1980 దశకం నాటి మాట.

ఇక రెంటాలగారు "అనర్గళంగా" చెప్పుకుపోతున్నారు! కృష్ణయ్యగారూ! మీ గురించి రాంచందర్ చెప్పారు. మీరు మాధవ నగరంలో గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఏదో చేశారటగదా! మరి మేము హైదరాబాద్‌లో జూబ్లీ హిల్సులో బాబా ప్రేమ మందిరము కడుతున్నాం. మీరు కూడా అందులో పాల్గొనాలని అని, అలా ఎన్నో విషయాలు చెప్పారు. అన్నీ విన్నాక, ఒకటే అన్నాను. చూస్తాములెండని నా దారిన నేను ఆఫీసుకు వెళ్ళిపోయాను.

ఆ తర్వాత నాకు హైదరాబాదుకు ట్రాన్స్‌ఫర్ అయింది. శంకర్‌మఠ్ దగ్గర, రామాలయం వీధిలో ఒక అద్దె ఇంట్లో వున్నాం. 1982 అక్టోబర్ 15న, శ్రీ రెంటాల, శ్రీ రాంచందర్ ఇద్దరూ మా శంకర్‌మఠ్‌లోని మా ఇంటికి వచ్చారు. రెంటాలవారిని కలవడం ఇది రెండవసారి. ఆయన "ఆలింగనం" ఇచ్చారు. అసలు ప్రేమంటే ఏమిటో "ఆ ఆలింగనంలో నేను తొలిసారిగా తెలుసుకున్నాను. మళ్ళీ ఈనాటి వరకు అంత హృదయపూర్వకమైన, ప్రేమమయమైన "ఆలింగనాన్ని" నేను చూడలేదు. అనుభవించలేదు. ఆయన కళ్ళలో ఏదో ఆకర్షణ వుంది. మాటల్లో అప్యాయత, మెహెరుని గురించి క్రొత్త వారికి చెప్పే విధానము నన్ను సమ్మోహితుడిని చేశాయి. మరి మెహెర్‌బాబాయే" వారిద్వారా నన్ను తన పరిధిలోనికి రప్పించారని నేను అనుకొంటాను.





శ్రీ మూర్తిగారు, శ్రీ రాంచందర్‌గారు నన్ను జూబ్లీహిల్సు కొండపైకి రావాలని, అక్కడ **"సెర్‌మన్- ఆన్- ద మౌంట్"** అనే కార్యక్రమం జరుగుతోందని ముఖ్యులైన పెద్దలు వస్తున్నారని చెప్పారు.

16వ అక్టోబరు 1982న నేను జూబ్లీహిల్సు" కొండపై తొలుతగా అడుగుపెట్టాను. కేవలం కొండపై చదునుచేయబడిన స్థలము తప్ప ఇంకా ఏ నిర్మాణము అప్పటి వరకు చేపట్టినట్లు లేదు. వేదికపై శ్రీ బి.ఎన్.రామన్, ఆనాటి చీఫ్ సెక్రటరీ , రామచెంద్రరెడ్డిగారు, రిటైర్డు డి.జి.పి,. శ్రీ ఎమ్.ఆర్.కె.శర్మగారు, అపుడు బి.ఎన్.రామన్‌గారికి (పి.ఎస్) శ్రీ కావూరి కుటుంబరావు గారు స్థలదాత కూర్చువ్నారు.

ఆ రోజు కార్యక్రమము ముగించుకొని క్రిందికి వస్తుంటే శ్రీ రెంటాలగారు, నిర్మాణంలో ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు సవివరముగా చెప్పారు. నేను ఆనాటికి చాలా క్రొత్తవాడిని. ఏమి చేయాలో నాకు తోచలేదు.

కాని రూ.5000/–లు. అప్పుగా మాత్రం ఇవ్వగలిగాను.

ఆ తర్వాత జూబ్లీ సెంటర్ నిర్మాణంలో నాకు శ్రీ రెంటాల పెద్ద ఎత్తున బాధ్యతలు అప్పగించారు. శ్రీ రెంటాల గురించి క్లుప్తంగా....

శ్రీ రెంటాల గురించి ఒక్కమాటలో చెప్పాలంటే.......
"రెంటాలవారు ఒక గొప్ప అయస్కాంతశక్తి"
"రెంటాలవారు ఒక గొప్ప సహృదయుడు"
"రెంటాలవారు ఒక గొప్ప బాబా ప్రేమికుడు"
"రెంటాలవారు ఒక గొప్ప త్యాగ శీలి"
"రెంటాలవారు ఒక గొప్ప ఆశావాది"
"రెంటాలవారు ఒక గొప్ప కార్యదక్షుడు"
"రెంటాలవారు ఒక గొప్ప నిగర్వి"
"రెంటాలవారు ఒక గొప్ప మెహెర్ మాంత్రికుడు"
"రెంటాలవారు ఒక గొప్ప మానవతావాది"
"రెంటాలవారు ఒక గొప్ప నిరాడంబరుడు".

" నేను జూబ్లీహిల్సు నిర్మాణంలో అగ్నికి వాయుదేవుడిలా" వారికి చేదోడువాదోడుగా ఉండి 14.11.1986 వరకు, పూర్తిగావించి నేడున్న కమిటిని బాధ్యతలను అప్పజెప్పి తప్పుకొన్నాను.

# నన్ను అన్ని వేళలా జ్ఞాపకం వుంచుకోండి - మెహెర్‌బాబా

**-ఏ.వి. రాఘవులు. విజయవాడ.**



**అ**ది 1959వ సంవత్సరం నాటి మాట. వేసవి కాలం. మెహెర్‌బాబా పూనేలోని గురుప్రసాద్‌లో వున్నారు. ముందుగా అనుమతి తీసుకునివచ్చినవారికి బాబా పూనేలో దర్శనభాగ్యం కల్గించారు. మేం అప్పట్లో కలకత్తాలో వుంటున్నాం. కొంతమంది బాబా ప్రేమికులతో కల్సి ఒక బృందంగా బాబా దర్శనార్ధం పూనే వెళ్ళాం. మా గ్రూపులో తెలుగువారితోపాటు, బెంగాలీలు, ఉత్తరాదివారు తదితరులున్నారు. మా స్నేహితుడొకరు- ఆతని పేరు హీరాలాల్. ఉత్తరాదివాడు. ఆయన కూడా మాతోపాటు బాబా దర్శనార్ధం పూనేకు వచ్చాడు. నేను చెప్పబోయేది ఈ హీరాలాల్‌గారి గురించే. అదేమంటే, మేం పూనేకు వెళ్ళేందుకు ముందురోజుల్లోనే శ్రీ హీరాలాల్ నా దగ్గరకు తాను రాస్తున్న మెహెర్ కోటి చూపించాడు. రామకోటి మాదిరిగా హీరాలాల్ మెహెర్ కోటి రాయడం అంతక్రితమే ప్రారంభించానని, నా అభిప్రాయం ఏమిటో తెలుసుకుందామని అడిగాడు. నేనేం చెప్పాలి? నాకయితే ఇష్టంలేకపోయినా అతడిని నిరుత్సాహపరచడం ఇష్టంలేక మీరు చేసేది బాగుందని అన్నాను. ఆ తర్వాత మేమందరం బాబా దర్శనార్ధం వెళ్ళాం. అందరం క్యూలో నిల్చున్నాం. మావంతు వచ్చేసరికి హీరాలాల్ తాను రాయడం ప్రారంభించిన మెహెర్ కోటిని బాబాకు చూపించి ఆయన ఆశీశ్శులు అందుకోవాలనుకున్నాడు. సరిగ్గా మేం క్యూలో బాబావారి సన్నిధికి చేరుకున్నాక, హీరాలాల్ తాను ముందుగా అనుకున్నట్లు తాను రాస్తున్న మెహెర్ కోటిని పుస్తకాన్ని బాబా ముందుంచాడు. ముందుగా బాబా మండలి సభ్యులు సో. ఏరుచ్ ఆ మెహెర్ కోటిని పరిశీలించాడు. సో.ఏరుచ్ హీరాలాల్ మెహెర్ కోటి రాయడం గురించి అడిగి తెలుసుకున్నాడు. ఆ తర్వాత బాబాకు క్లుప్తంగా చెప్పాడు. మెహెర్





కోటి త్వరగా పూర్తిచేయడానికి అవతారుని ఆశీశ్శులు హీరాలాల్ కోరుతున్నాడని ఏరుచ్ బాబాకి వివరించాడు.

ఆ తర్వాత హీరాలాల్‌జీ ఇచ్చిన మెహెర్ కోటి పుస్తకాన్ని తిరిగి ఏరుచ్ ఇచ్చేసాడు.

ఆ తర్వాత మెహెర్ కోటిలాంటివి రాయడం గురించి ప్రస్తావిస్తూ బాబా ఏమన్నారో తెలుసాండి?

**నేను మానవ రూపంలో మీ మధ్యకు వచ్చిన భగవంతుడను.**

**నన్ను హృదయపూర్వకంగా జ్ఞాపకం ఉంచుకోండి.**

**నన్ను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవడమంటే నన్ను నిరంతరం ప్రేమించడమే అవుతుంది** అని క్లుప్తంగా అన్నారు. హీరాలాల్‌ను మెహెర్ కోటి లాంటి పుస్తకాలు రాయవల్సిన అవసరం ఏమిటి? అని అన్యాపదేశంగా హెచ్చరించారు.

బాబాను మన నిత్య సహచరునిగా, స్నేహితునిగా, సాక్షాత్తూ అవతారమూర్తిగా నిరంతరం ఆయన్ని స్మరించడం మినహా మరేమిచేసినా వృధా అని బాబా ప్రేమికులుగా మనం గుర్తించాలి.



మెహెర్‌స్థాన్ ప్రేమిక సహవాస్‌లో పాల్గొన్న మెహెర్‌నాథ్ కల్చూరి తదితరులు

# ధర్మశాల 4వ వార్షికోత్సవము

## (సంచారి)

మెహెర్‌స్థాన్ కొవ్వూరు ధర్మశాల 4వ వార్షికోత్సవము ఆగష్టు 2న ఎంతో వైభవంగా జరిగింది. సుమారు 500 మంది బాబా ప్రేమికులు పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా మెహెరాబాద్‌నుండి శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ జైబాబా చెప్పారు. ఇంతక్రితం కొవ్వూరు మెహెరస్థాన్‌కు రెండుసార్లు వచ్చాను. ఈ సారి ఐదు దేశాలకు చెందిన ఆరుగురు ప్రేమికులతో వచ్చాను. ఎన్నిసార్లు వచ్చినా అదే మార్గం, అదే మనసు, అదే తపన. ప్రతిసారి ఓ నూతన ఉత్సాహం, ఆనందం. "నేను గ్రూపుల కొరకు కాదు. ఎంపిక చేసిన కొంతమంది కోసం మాత్రమే నన్నారు-మెహెర్‌బాబా. అహ్మద్‌నగర్‌లో 5 లక్షల జనాభావుంటే, కేవలం 60 మంది మాత్రమే బాబా ప్రేమికులు. అదే పింపలగాం- మెహెరాజాద్‌లో బాబావారు నివాసమున్న ప్రాంతంలో నేను స్థానిక గ్రామీణులు కొందరిని మెహెర్‌బాబా ఎవరో తెలుసా? అని అడిగాను. తెలియదన్నారు. డా॥ గోహెర్ తెలుసన్నారు. ఆమె మందులు యిస్తుందని చెప్పారు. డా. గోహెర్ మెహెరాజాద్‌లో ఆసుపత్రి నిర్వహించేది..మెహెర్‌బాబా తన కార్యక్రమాలు ఆ మాదిరిగా ఉంటాయి. దగ్గర్లోని వారికి ఆయన గురించి తెలియదు.

200 కి.మీ. - 2000 కి.మీ. దూరంలో ఉన్నవారితో ఆయన పని చేస్తున్నారు. ఇలా ఎందుకంటే- మెహెర్‌బాబా తాను ముందుగా ఎంపిక చేసుకున్న కొందరికోసమే నన్నది నిర్వివాదాంశం. సద్గురు కబీరు అంటారు కదా .....

తల, మనస్సు, లేనివాడే భగవంతుని ఇంట్లోకి ప్రవేశానికి అర్హులన్నారు. గాడ్గే మహారాజ్ "భగవంతుడి మార్గం చాలా ఇరుకుగా ఉంటుందన్నారు. ప్రేమికులు ప్రేమకొరకు ప్రియతముని ప్రేమిస్తారు. మనందరం ఇంకా ఎన్నో శరీరాలు మార్చవల్సివుంటుంది.

భగవంతుడు మాత్రమే "సత్యం" అనే విషయం తెలిసేవరకు ఇలాంటి సహవాస్ కార్యక్రమాలకు తప్పక హాజరుకావాలి. ప్రార్ధనలు చెయ్యాలి, తప్పదు, అని మెహెర్‌నాథ్ అన్నారు. ఒక వివాహ కార్యక్రమానికి, ఫంక్షన్‌హాలు, బ్యాండ్ మేళాలు, పురోహితులు కళ్యాణమండపం, బంధుమిత్రులు, అందరూ అత్యవసరమే. పెళ్ళి అయిపోయాక వధువు-వరుడూ మాత్రమే మిగిలుతారు.

అంతక్రితంవరకూ పెళ్ళికి అత్యవసరమైన వారందరి విలువ, పెళ్ళి తంతు పూర్తయ్యాక ఏముండదు. వాటి విలువ - కేవలం జీరో- శూన్యం మాత్రమే. అదేమాదిరి భగవంతుని గురించి తెలుసుకునే ముందర, ఈ ప్రాపంచిక విషయాలన్నీ ప్రధానమే. భగవంతుడ్ని తెలుసుకున్నాక తెలిసివస్తుంది - ఏమనంటే, వీటి విలువ జీరోనే గదా అని మెహెర్‌నాథ్ వివరించారు.





మెహెర్‌నాథ్ తన బాల్యంలో బాబా సమక్షంలో జరిగిన విషయాలు ప్రస్తావిస్తూ ఒక రోజున నేను, మా అక్క, అమ్మ అంతా బాబా సమక్షంలో ఉన్నాం.

బాబా నన్ను - స్టాండ్‌అప్- లేచి నిలుచోమన్నారు. లేచి నిలుచున్నాను. బాబా- నీవు ఎక్కువగా ఎవర్ని ప్రేమిస్తావని నన్ను అడిగారు. ముందుగా మా అమ్మ, ఆ తర్వాత నాన్న, ఆ తర్వాత బాబా అని జవాబిచ్చాను. బాబాకు థర్డ్ ప్లేస్ ఇచ్చాను. ఆ తర్వాత మా అక్కయ్య షీలాని పిలిచి, బాబా తిరిగి ఇదే ప్రశ్నవేశారు. షీలా ఏం చెప్పిందంటే, నేను ముందుగా బాబాను, ఆ తర్వాత నాన్న, ఆ తర్వాత మా అమ్మను ప్రేమిస్తానని చెప్పింది. తాను ప్రేమించే వ్యక్తుల్లో ప్రధమ స్థానం బాబా - భగవంతునికిచ్చింది.

బాబాకు షీలా మాటలు బాగా నచ్చాయి. 'ఇదీ కరెక్ట్' అని బాబా నన్ను ఉద్దేశించి అన్నారు. మనం ప్రేమించేవారిలో ముందుగా భగవంతుడు వుండాలని బాబా సూచించారు.

మరో సంఘటన గురించి మెహెర్‌నాథ్ వివరిస్తూ అప్పట్లో మేం అహ్మద్‌నగర్‌లో బాబా సమక్షంలో ఉన్నాం. నాకు 9 సంవత్సరాలు వయస్సు ఉంటుంది. ట్రస్ట్ ఆఫీస్ క్యాంపస్‌లోనే బాబా సెంటరు ఉంది. నాకోసంగా ప్రత్యేకంగా ఒక బాబా సెంటర్ ఏర్పరుచుకోవాలని ఒక చిన్న రూమ్‌లో బాబా ఫోటోలు పెట్టి బాబా సెంటర్ నొకదాన్ని ఏర్పాటు చేశా, ఇలా ఏర్పాటు చేసుకున్న సెంటర్‌ని మెహెర్‌బాబా స్వయంగా ప్రారంభించమని కోరాను. ఇందుకు బాబా నాతో ఇలా అన్నారు. బాబా- నీ సెంటర్లో ఎంతమంది ప్రేమికులున్నారు. నేను- నేను ఒక్కడ్నీ" అని జవాబిచ్చాను.

బాబా- ఇలా ఎందుకు మీ - అమ్మా- అక్కయ్య లో వాళ్ళనెవ్వరిని రానీయను. వాళ్ళు నాకు సహాయం చేయరు. కదా పై పెచ్చు సతాయిస్తారు. అందుకనే వాళ్ళెవ్వరినీ అనుమంతించనన్నాను. బాబా- ఇది సరైన నిర్ణయంకాదు బాబా సెంటర్ అంటే అందర్నీ ఆహ్వానించాలి. అందరూ పాల్గొనాలి. అప్పుడే నేనక్కడకు వస్తానన్నారు బాబా.

అనంతరం శ్రీ అన్నా ఖండాలే, మెహెరాబాద్, విదేశీ బాబా ప్రేమికులు శ్రీయుతులు టోనీ గ్రిస్, కేటిఫే, పాల్‌కోమర్, సిండి తదితరులు బాబా సందేశాలపై ప్రసంగించారు. ముందుగా, మెహెరస్థాన్‌నుండి ఉదయం 8 గంటల ప్రాంతంలో నగరసంకీర్తన జరిగింది.

శ్రీ కె.హెచ్.కె.ప్రసాద్, శ్రీమతి శారద ధర్మశాల భవనంపై అవతారుని సప్తవర్ణ పతాకాన్ని ఎగురవేశారు. శ్రీ కోడూరి దంపతులు బాబావారికి పుష్పమాలలు వేశారు. బాబావారి ప్రార్ధనలు తర్వాత శ్రీ పారేపల్లి సత్యం బృందం, శ్రీ సి.వై.చింతామణి, శ్రీ టి.పి.సోమరాజు, శ్రీమతి కె.భార్గవి తదితరులు చక్కని భజన కీర్తనలు ఆలాపించారు.

ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం ఆంధ్రా సెంటర్, అధ్యక్షులు శ్రీ బి. రామక్రిష్ణయ్య రసవత్తరంగా నిర్వహించారు. ధర్మశాల కార్యదర్శి శ్రీ వై.యస్.రావు ధర్మశాల పనితీరుపై కార్యదర్శి నివేదిక సమర్పించారు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

**మం**డలి వారి ప్రారబ్ద ఖర్మ స్థితిగతులనిబట్టి పరమ సద్గురువు తమ పరిష్కారమార్గం నిర్ణయిస్తారు. ఒకరి కోసం ఉపవాసం వుంటారు. ఇంకొకరి విషయంలో మౌనం పాటిస్తారు. మరొకరి కోసం తపస్సుచేస్తారు. ఇలా ఎవరి అవసరాలకి తగ్గట్టు చేసి, ప్రారబ్ద బందనాలను తొలిగిస్తాడు. చూసేవాళ్ళు ఈయనికి ఈ కష్టం అంతా విధి వ్రాత అనుకొంటారు. కానీ ఇవేమి పట్టవు, అంటవు ఆయనకి. పరమ సద్గురువు లక్ష్యం అల్లా తన మండలివారిని పరమాత్మానుభవం వైపుకి నడిపించడమే. ఆ అనుభూతి చిటికెలో వస్తుంది. రెప్పపాటుకాలంలో లభిస్తుంది. ఆ దివ్యానుభూతి ఫలానా రకంగావుంటుందని వూహించలేరు. వూహలకి అందదు ఆ మధురానుభూతి. అది అంతే. ప్రభువు కృప. ఆ కృప ఎలా వర్షిస్తుందో చెప్పలేం. ముందుగా చెప్పి, హెచ్చరికచేసి రాదు. సమయం రాగానే, అలా, అలా వచ్చేస్తుంది అంతే. ప్రభువు వో మాట అనవచ్చు. కనుసన్నచేయవచ్చు. అంతా యధాలాపంగానే సుమా. ఆ తృటిలో మెరుపు మెరిసినట్లు, లైటు స్విచ్ వేసినట్లు, మాటలకి అందని పరమాత్మ అనుభవం దొరుకుతుంది.

గమ్మత్తు ఏమిటీ అంటే, ఈ దివ్యానుభూతికి యోగ్యులుగా మండలివారిని పరమ సద్గురువు తీర్చి దిద్దుతున్నా, వాళ్లకి ఆ వైనం తెలీదు. అంతేకాదు, పరమ సద్గురువు తమని ఆధ్యాత్మికంగా బాగా ముందుకు తీసుకువెళ్లిన సంగతి కూడా ఆఖరి క్షణం వరకు తెలుసుకోరు.

మండలి వారి ప్రారబ్ద ఖర్మలని ప్రభువు ఎలా తుడిచి పెడతాడు. అదీ ఒక్కసారే అందరిఖర్మలన్నీ ఎలా తొలిగిస్తాడు. ఇది రహస్యం. చెప్పకూడదు. ఎందుకంటే, మండలిలో లేకపోయినా మండలిలో వున్నామని కొంతమంది జిజ్ఞాసులు అనుకొంటూంటారు. అటువంటివారు ప్రభు కృపవల్ల మా ప్రారబ్ద ఖర్మలు పోతాయనుకొని లేనిపోని కష్టాలు కొనితెచ్చుకోవచ్చు.

మరి మండలిలో వున్న వ్యక్తులకి ప్రభువు అండ శ్రీరామరక్ష. వాళ్ళు ఏంచేసినా, ఎంత వెధవ పని చేసినా వాళ్ళకి కొత్త ప్రాపంచిక సంస్కారాలు అంటవు. వాళ్ళ ఆధ్యాత్మికోన్నతికి అడ్డంరావు సరికదా బ్రహ్మైక్య వరసిద్దిని దూరం చేయలేవు. ఎందుకో





తెలుసుగా? మండలివారుచేసే ప్రతిపనికి శిక్షననుభవించేది ప్రభువే. మండలివారి చర్యలవల్ల ఏర్పడే కొత్త ప్రాపంచిక సంస్కారాలు ఎకాయెకి ప్రభుని చేరతాయి. ఆయన వాటిని తుడిచి వేస్తాడు. సద్గురువు మండలిలో వున్నామని తెలిసినా, ప్రారబ్ధఖర్మలనుంచి విముక్తి లభిస్తుందన్న ధీమావున్నా, మండలివారు పరమ సద్గురువు విధేయులుగా వుండాలి. మనసా వాచా గురువాజ్ఞని పాటించాలి. అలా చేస్తే, పరమ సద్గురువు పని ఎంతో తేలికవుతుంది. ప్రభువు ఆదేశాలనీ, ఉపదేశాలనీ వేదవాక్యంగా స్వీకరించాలి. పాటించాలి నిత్య జీవితంలో కూడా. ప్రభువు మాట దాటకూడదు. ఉపవాసం వుండమంటే అన్న పానీయాలు ముట్టకూడదు. భోజనం చేయమంటే, ఆకలివున్నా లేకపోయినా వెంటనే కడుపార భోజనం చేయాలి. ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రభు పాదాలకి అంకితం కావాలి. ఆ మహద్భాగ్యమే జీవితపరమార్థం కావాలి. అంకితభావంతో ప్రతిమాటనీ తు.చ. తప్పకుండా పాటించాలి. విధేయత చూపాలి ఇదిఏదో పెద్దకష్టమైనపని అనుకోకండి. గురువు మెప్పుకోసం అహర్నిశలు కష్టపడుతున్నామనుకోండి. ఎందుకంటే మీకష్టం, మీ సేవ ఎంత? ఆయన ప్రసాదించే పరమాత్మానుభవంతో ఇవి సరితూగుతాయా! బ్రహ్మైక్యం వో అమూల్యమైనవరం. ఆ దివ్యానుభూతి ముందు, పరమ సద్గురువుని మండలి చేసే సేవ ఎప్పటికీ తక్కువే అని బాబా వారు అన్నారు.

నవంబరు 28 నుంచి బాబా ఛగన్, విష్ణు, బైలీలకి కొత్త పనులు పురమాయించారు. విష్ణుని ఆశ్రమంలో పని చేయమన్నారు. బైలీని ఏకాంతవాసంలో వుండమన్నారు. ఎగువ మెహెరాబాద్‌లో రేపటినుంచి ఏకాంతవాసం వుండు", అని బైలీని ఆదేశించారు. ఏకాంతవాసం గదిలోనే చేయమన్నారు. మరి ఛగన్‌కి అప్పగించినపని ఏమిటి!

'నా పనులు చూసి పెట్టు' అనారు. సైన్యంలో ఆఫీసర్లకి నమ్మినబంటువంటి సిపాయిని ఇస్తారు. 'సార్ వెనక నీడలా వుంటూ, ఆయనకి ఎప్పుడు ఏది కావాలో అది సమకూరుస్తుంటాడు. ఈ సిపాయిని ఆర్డర్లీ అంటారు. ఇప్పుడు మన ఛగన్‌ని బాబా తమ ఆర్డర్లీగా నియమించారు.

నవంబరు 29వ తేదీన బైదుల్‌కి కొత్త బాధ్యతనప్పగించారు. ఈవాళ్టి నుంచి నువ్వు నా సి.ఐ.డి. పోలీసు ఆఫీసరవి. ఆశ్రమం, స్కూలు పిల్లలకి మేనేజర్‌వి', అన్నారు.

పిల్లల మేనేజరుగా ఏంచేయాలో చెప్పారు. పిల్లల్ని ప్రేమగా లాలించు. కసురుకోకు అన్నారు. ఇంకా ఏం చేయాలి? బాబా అంటే వాళ్ళలో ప్రేమ పెంచాలి. బైదుల్ సరే నన్నాడు. పిల్లల్లో వొక్కడయ్యాడు. బాబాసాన్నిధ్యంలో వుండగలగటం ఎంత గొప్ప వరమో వివరించాడు. చాలా వోపికగా వీలుచిక్కిన ప్రతిసారీ ఈ సంగతిని మళ్ళీ మళ్ళీ చెప్పేవాడు. బాబాపై దృష్టి వుంచి, ధ్యానం చేయండి అన్నాడు. పిల్లలకి బైదుల్ మాటలు బాగా వొంట పట్టాయి. అతనిపై గురికుదిరింది. అందుకనే, బైదుల్ అడుగుల చప్పుడువిన పడగానే, పుస్తకాలపురుగులు కూడా, ధ్యానముద్రలో కూర్చునేవారు.

బైదుల్ వెళ్ళిపోగానే వాళ్ళు ధ్యానం నుంచి బయటపడేవారనుకోండి. అంటే కొంటెకోనంగులుకి కూడా బైదుల్ అంటే ఎంతో గౌరవం అన్నమాట. వీళ్ళ సంగతి అలావుంచితే కొందరు పిల్లలు నిజంగానే బాబా ప్రేమలో మునిగితేలుతున్నారు. అసాధారణ అనుభూతులు వాళ్ళకి కలుగుతున్నాయి.

బైదులు గుఢాచారి పోలీసుగా కూడా చాలా శ్రద్ధగా పనిచేస్తున్నారు. పురుషమండలిపై కన్నువేసి వుంచమని బాబా చెప్పారతనికి. అందుకుని, రాత్రిళ్ళు పురుషమండలి పడుకొనే చోటుకి చడీచప్పుడు చేయకుండా వెళ్ళేవాడు. తడిక వెనక నిలబడి ఎవరేమంటున్నారో చెవులు రిక్కించి వినేవాడు. ఎవరేమయినా మాట జారుతున్నా, ఇది బాగా లేదు, అది బాగా లేదు అంటూ సణుగుతున్నా బాబాకి రిపోర్టుచేసేవాడు. బాబా వాళ్ళకి చివాట్లు పెట్టేవారు.

ఒకరాత్రి ఏమయిందీ. రుస్తుం, పెండు, ఇంకొంతమంది ఏదో మాట్లాడుకొంటున్నా అప్పుడే మన బైదుల్ అక్కడికి చేరాడు. తడిక ప్రక్కకి చేరి, చప్పుడు చేయకుండా నిలబడ్డాడు. ఎవరేమంటున్నారో వినాలన్న ఆత్రంలో వున్నాడు. ఇంతలో బక్కెట్టుడు నీళ్ళు పైనపడ్డాయి. వో ప్రక్క నవంబరు చలి. మరో ప్రక్క చన్నీళ్ళ వర్షం. నీళ్ళు గుమ్మరించింది ఎవరో తెలుసా? రుస్తుం మహాశయుడు. రోజూ ఇక్కడ మనగదిలో మనం మాట్లాడుకొంటున్న విషయాలు బాబా చెవికి ఎలా చేరుతున్నాయని ఆరాతీసి, 'దొంగ'ని పట్టుకొన్నాడు. బైదుల్ తడిక దగ్గరకి రాగానే, అడుగులో అడుగు వేసుకొంటూ తనూ తడికని చేరాడు. కుర్చీ ఎక్కి తడికపైనుంచి బకెట్టునీళ్ళు గుమ్మరించి 'కసితీరింది', హమ్మయ్య! అన్నాడు.

గూడాచారి ఆటకట్టించాలని పురుషమండలి కంకణం కట్టుకొంది. అయితేనేం, బైదుల్ తన గూఢచారి విధిని మానలేదు. బాబా ఆజ్ఞని శిరసావహించడం అంటే, ఎన్ని ఎదురు దెబ్బలు ఎదురైనా ఆయన చెప్పిన ప్రకారం చేసితీరాలి. ఇప్పుడు బైదుల్ పరిస్థితి అదే.





మండలిలో వారికి తన గుఢాచారి పని నచ్చలేదని వూరుకోలేదు. ఇది బాబా ఆజ్ఞ. బాబా ఆజ్ఞ ప్రకారం నడుచుకోవటమే నా విధి అనుకొన్నాడు. బాబావారు నేర్పిన మొదటపాఠం – విధేయత. మండలిలోని వారందరికీ తలోపనీ అప్పగించారు బాబా. ఎవరి కష్టం వాళ్ళది. ఎవరి ఇబ్బంది వాళ్ళది. అయినా అప్పగించిన విధినిర్వహణమానలేదు. బాబాకి అతి దగ్గరగా వుండటం అంటే అహంకారాన్ని సమూలంగా పెకలించి వేయటమే. బాబా సన్నిధిలో అహంకారానికి నిత్యమరణమే. అందుకనే బాబావాడలో ప్రేమపొంగి పొర్లింది. ప్రేమాస్పదమూర్తి సమక్షంలో మండలి వారందరూ అన్నదమ్ములు. వాళ్ళలో బేధభావాలు లేవు. వొకవేళ పొరపచ్చాలు వున్నట్లు కన్పించినా అవి వుండేది కాసేపే. ఇదిగో ఇతగాడు నా శత్రువు అన్న భావన దొర్లినా అదీ వోక్షణంలో మాయమవుతుంది ప్రేమాస్పదుని సమక్షంలో. ఎవరూ ఎవరికీ శత్రువులుకాదు. డిసెంబరు రెండవ తేదీ రాత్రి బాబా విశ్వం గురించీ, ప్రళయం గురించీ ఎన్నో సంగతులు చెప్పారు. విశ్వం– అదే ప్రపంచం ఎలా ఏర్పడిందీ వివరించారు. కళ్ళకి కనిపించే విశ్వం వొక్కటే. కళ్ళకి కనబడని విశ్వాలు అనేకం అన్నారు. ఇవన్నీ వొకదాని కొకటి ముడిపడినాయి. ఒక విశ్వం సృష్టింపబడగానే మరో విశ్వం వెంటనే ఏర్పడుతుంది. ఇదొక గొలుసు క్రమం.

ఎన్ని ప్రపంచాలు వున్నాయో ఎవరికీ తెలీదు. సద్గురువులు కూడా లెక్క పెట్టలేరు. ఒకసారి, సాకోరీలో ఉపాసినీ మహారాజ్ దగ్గర వున్నప్పుడు ప్రపంచాలని లెక్క పెట్టే ప్రయత్నం చేశాను. అది 1921 నాటి సంగతి. సద్గురువునుంచే పుట్టుకు వస్తాయి విశ్వాలు. ఆయనలోనే లీనమైపోతాయి. కానీ అవి ఎన్ని వున్నాయో లెక్కపెట్టాలంటే సద్గురువుకే సాధ్యం కాదు.

సాకోరీలో వున్నప్పుడు విశ్వాలని లెక్కపెట్టె ప్రయత్నం చేశానని చెప్పాను కదా. ఆవాళ, నేను ఉపాసినీ మహారాజ్, ఆయన పాకలో కూర్చొన్నాం. చర్చ ప్రపంచాల లెక్కపైకి మళ్ళింది. మహారాజ్ లెక్కపెడ్తానన్నారు. ఇదేమీ ఆషామాషీ పనికాదు. తెలుసా! సంస్కారాలు ఎప్పుడు వరదలా వస్తూనేవుంటాయి. ఈ వరదకి అడ్డుకట్టవేసి, సంస్కారాల ప్రవాహాన్ని ఆపాలి. ఇలా చేయాలంటే సద్గురువు ఏంచేయాలి? తన మనస్సునీ, యావత్తు సృష్టి శక్తినీ మోపి, కొత్త విశ్వాల పుట్టకుండా ఆపాలి. అలా చేయడం. చాలా ప్రమాదకరం ఎందుకంటే భగవంతుని ఏకత్వం నుంచే పుట్టింది ద్వందరూపం. కొత్త విశ్వాల ఆవిర్భావానికి అడ్డకట్ట వేయగానే ద్వంద రూపానికి హానికలుగుతుంది. వెంటనే తీవ్రంగా స్పందిస్తుంది. ఇందువల్ల సద్గురు ప్రాణాలకే ముప్పు వాటిల్లవచ్చని మహారాజ్ చెప్పారు. విశ్వాలని లెక్కపెడ్తుంటే, ఏకాగ్రత వల్ల నరాలు బిగుసుకు పోవచ్చు. అలా జరిగితే ప్రాణాలు పోవటం తథ్యం. అందుకనే, విశ్వాలు లెక్కపెడ్తామని, ప్రపంచపు సృష్టిగొలుసు

క్రమాని నేను ఆపాలనుకోగానే మహారాజ్ నన్ను వారించారు. మహారాజ్ ఎందుకు అడ్డు చెప్పారో తెలుసా? నా ప్రాణాలకి ముప్పు ఏర్పడుతుందని, ఎన్ని ప్రపంచాలున్నాయో లెక్కపెడుతూ చనిపోయివుండేవాడిని.

భువనాలని లెక్కపెట్టాలని ఎందరో సద్గురువులు అనుకొన్నారు. కానీ ఎవ్వరూ సఫలీకృతులు కాలేదు. ఈ మాట మహారాజ్ స్వయంగా చెప్పారు నాకు.

సద్గురువు నుంచి పుట్టింది జగత్తు, కొన్ని వేలసంవత్సరాల మనుగడ తర్వాత సద్గురువులో లీనమైపోతుంది. జగత్తు మాయమవటమంటే మహాప్రళయం సంభవించటమే. మహా ప్రళయంతో జగత్తు స్థూల రూపాన్ని కోల్పోతుంది. విశ్వాత్మలో లీనమై వుంటుంది. స్థూల ప్రాణులు అన్నీ విశ్వాత్మనే చేరతాయి. అక్కడే వుంటాయి. జగత్తులో వున్న అన్ని ప్రాణుల స్థూల ఆత్మలు విశ్వాత్మలోనే వున్నాయి. కొన్ని వేల సంవత్సరాల తర్వాత సృష్టి పునఃప్రారంభమౌతుంది. జీవాత్మలు మళ్ళీ స్థూల రూపం తీసుకొంటాయి. మహా ప్రళయానికి పూర్వం వున్న చైతన్యావస్థను బట్టి వాటి పునర్జన్మ జరుగుతుంది. ఒక్కసారిగా కాదు క్రమక్రమంగా జన్మ నెత్తుతాయి.

గాఢనిద్రలో వున్నప్పుడు మీకు ప్రపంచం పట్టదు. మీ వొళ్ళు తెలీదు మీకు ఆదమరిచిన ఈ నిద్రవస్థ ఒకరకంగా మీవరకూ 'లయ'స్థితి. అచైతన్యంగా వుంటారు. మెళుకువరాగానే, సృహలోకి వస్తారు. చుట్టుప్రక్కల వున్నవన్నీ గుర్తుకువస్తాయి. మెళుకువతో మళ్ళీ మీకు సృష్టి మొదలయినట్లేకదా. నిద్రావస్థలోని మీ లయస్థితి మీ వరకూ, ప్రళయం క్రిందలెక్క. జగత్తుకి జరిగే ప్రళయం మహా ప్రళయం. యావత్తు జగత్తు కరిగి భగవంతునిలో లీనమైనపోతుంది. మహా అంటే గొప్ప అని అర్థం. మరి ఇది గొప్ప ప్రళయంకాక మరేమిటి. ఇది ఎప్పుడు జరుగుతుంది. ఒక వ్యక్తి విషయములో ప్రళయం నిద్రావస్థలో వస్తే, జగత్తుకి ఎన్నో యుగాల తర్వాత లభిస్తుంది లయస్థితి. ఖురాన్‌లో ఏం వ్రాశారో తెలుసా! కల్పావసానం రోజున ప్రతివారూ సమాధినుంచి లేచి వస్తారని వ్రాశారు.

ఈశ్వరుడి గురించి కూడా ఈవేళ వో మాట చెప్పాను. ఈశ్వరుడు అంటే సృష్టి, స్థితి, లయకారుడు, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు ఆయనే. త్రిమూర్తి ఆయన. ఈశ్వరుడు దేముడు. అయితేనేం నేనెవరో తెలియని స్థితి ఆయనది. అనంత అచేతనావస్థ ఈశ్వరుడిది. సృష్టి, స్థితి, లయలు తెలిసిన భగవానుడికి తానేవరో తెలీకపోవటమేమిటి? విడ్డూరంగా వుంది కదూ వినడానికి. బెలూన్ వూదుతున్నారనుకోండి. మీ దృష్టి ఎక్కడ వుంటుంది. బెలూన్ పైన ఎంత గాలి ఎక్కిందీ గమనిస్తూంటారు తప్ప, నేనెలా వున్నాను అని పట్టించుకొంటారా? అలానే ఈశ్వరుడి దృష్టి అంతా ఆయన సృష్టిపైనే వుంది. తనపైన లేదు. అందుకనే తానెవరో తెలీదు ఈశ్వరుడికి, అని బాబా పేర్కొన్నారు. బాబా





గొయ్యిగది ప్రక్కన ఐదు గదుల్ని కట్టారు. ఇవేమీ పెద్దవికాదు. చాలా చిన్నగదులు. తాత్కాలిక అవసరాలకి అన్నట్లు కట్టారు. కట్టటం పూర్తికాగానే వాటిని, బాబా గోపాలస్వామి, శంకరనాథ్, షెరియార్, మెహ్రబాన్‌పూర్, కె.కె.మనేకర్, గులాబ్ షాలకి కేటాయించారు. ఈ గదుల్లో ధ్యానం చేస్తూగడపమన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకి రాకూడదని స్పష్టంచేశారు. మలమూత్రాలకి కూడా మీరు బయటకి రానక్కర్లేదు. బెడ్‌పాన్‌లు పెడ్తారు. వాటినే వాడండి. ఉదయాన్నే విష్ణువాటిని శుభ్రంచేస్తాడు అని బాబా చెప్పారు.

ధ్యానంతోపాటు ఉపవాసం వుండమని హితవు పలికారు. సిద్దూ రోజూ మీకు పాలు, మంచినీళ్ళు తెచ్చిఇస్తాడు. ఆపాలు త్రాగండి. దాహమనిపిస్తే మంచినీళ్ళు తీసుకోండి, చెప్పిన ప్రకారం చేయండి అని శెలవిచ్చారు. మీరు ఐదుగురు సాధకులు ఈవాళ్టి నుంచి అంటూ, ఆ ఐదుగదులని సాధక ఆశ్రంగా వర్ణించారు. అలా 1923 డిసెంబరు 2వ తేదీ ఉదయం మెహెరాబాద్ కొండపై సాధక ఆశ్రమం వెలిసింది.

రెండు రోజులు గడిచాయో లేదో, మెహెర్‌ప్రభు ప్రేమామృత ప్రభావం కనిపించింది. ముందుగా ప్రభావితమైన వాడు గోపాలస్వామి. ఉన్నపళంగా ఏడవటం మొదలు పెట్టాడు. ఏకధాటిగా మూడు గంటలు కంటతడిపెడ్తూనే వున్నాడు. ఇది 'శుభశూచకం' అన్నారు బాబా. మిగిలిన వాళ్ళపై కూడా ప్రేమామృత ప్రభావం కనపడింది. మాటలకు అందని అనుభూతి వాళ్ళ సొంతమైంది.

మెహ్రాబాన్‌పూర్ మానసిక పరిస్థితి మెరుగు అయింది. మామూలు మనిషి అవుతున్నాడని చెప్పవచ్చు. మెహెరాబాద్ వాతావరణానికి అలవాటు పడ్డాడు. బాబా ఆదేశాల ప్రకారం నడుచుకొంటున్నాడు. ఇప్పటివరకూ మెహెరాశ్రమం దగ్గర కాపలావాడుగా వుండేవాడు. బయట వాళ్ళెవర్నీ ఆశ్రమంలోకి రానిచ్చేవాడుకాదు. ఎందుకో తెలుసా అది బాబా ఆజ్ఞ కాబట్టి. బాబా ఆజ్ఞ అతగాడికి శివాజ్ఞ.

ప్రపంచంలో ఎన్నో మతాలున్నాయి. ఇన్ని మతాలు దేనికి? ఇదొక ధర్మసందేహం అందరికీ. డిసెంబరు నాలుగవతేదీ మధ్యాహ్నం ఆ ధర్మసందేహాన్ని బాబా తీర్చారు. అప్పుడు గడియారం మూడు గంటలు కొట్టింది.

ఇన్ని మతాలని సృష్టించింది ఎవరో తెలుసా అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకి తామే జవాబు చెప్పారు. ఆయా కాలాల్లో అవతరించిన అవతార పురుషుడు మతాలని ప్రజలకి వరంగా ఇచ్చాడన్నారు. కొన్ని నియమాలు నిష్టలు ఆదర్శాలు చెప్పాడు అన్నారు. ప్రజల దృష్టిని భగవంతుడికేసి మరల్చడానికే అవతారుడు మతాలను సృష్టించాడు అని అవతారుడు పేర్కొన్నారు. ***(సశేషం)***

# బాబా ప్రేమ అందరి సొత్తు

**భావూజీ అమెరికానుండి వచ్చాక మెహెరాబాద్‌లో బాబా సమాధిని దర్శించుకుని, అవతారునితో తనకు జరిగిన అనుభూతిని ఇటీవల పిలిగ్రిం సెంటర్‌లో వివరించారు. ఆ సమయంలో అక్కడేవున్న శ్రీ మల్లాది రామారావు, న్యూ ఢిల్లీ, తెలుగు బాబా ప్రేమికులకోసం ప్రత్యేకంగా రాసి పంపిన భావూ మాటలను యధాతథంగా ప్రచురిస్తున్నాం. ఆస్వాదించండి. -ఎడిటర్.**

ఈ సంఘటన మెహెరాబాద్‌లో జూలై రెండవ వారంలో జరిగింది. అది జరిగిన ఐదు రోజులకి అంటే 20వ తేదీకి నేనక్కడికి వెళ్ళాను. ప్రత్యక్ష సాక్షినికాకపోవటంవల్ల విన్నమాటల్ని వెంటనే నమ్మలేకపోయాను. అయితే మెహెర్‌బాబా ట్రస్టు చైర్మన్, భావూ కల్చూరీ (భావూజీ) స్వయంగా చెపితే ఇహ నమ్మక తప్పలేదు. ఆయన ఏదో రహస్యంగా నా వొక్కడికే చెప్పలేదు. ఆ సంగతిని పిలిగ్రిమ్‌సెంటర్‌లో ఉపన్యాసం ఇచ్చినప్పుడూ, ఇటీవల ఆదివారంనాడు చాటింగ్ చేస్తూ కూడా ఆ సంఘటనని, ఏదో మామూలు సంగతిలా, **'నమ్ము - నమ్మకపో'** అన్నట్లు చెప్పారు.

ఇంతకీ ఏమయిందంటే, భావూజీ గత మూడు నెలలుగా అమెరికాలో పర్యటించి ఇటీవలనే నగర్‌కు తిరిగివచ్చారు.



బాబా దర్శనార్ధం, భావూ సమాధికి వెళ్ళారు. తలుపులు మూసి వున్నాయి. తలుపు తెరిచేవరకు అక్కడే కూర్చున్నారు. ఎంతసేపో తెలుసా! సుమారు గంటన్నర సేపు.

విదేశాలకి వెళ్ళివచ్చిన ప్రతిసారీ ముంబాయిలో విమానం దిగాక, అక్కడ ఓ రెండు రోజులుగడపటం భావూజీకి అలవాటు. కానీ ఈసారి అలా చేయలేదు. రాత్రి తొమ్మిదింటికి విమానం దిగారు. వెంటనే కారు ఎక్కి, పోనీ అన్నారు. ఎక్కడికి అని అడిగేతే "ఇంకెక్కడికి" సమాధిదగ్గరకు అన్నారు. "దారిలో ఎక్కడ ఆగకండి.





ఎకాయెకి మెహెరాబాద్ వెళ్ళాల్సిందే, అని స్పష్టం చేశారు.

కొండపైకి చేరేసరికి నాలుగు అయింది. చీకటి విచ్చుకోవటం లేదు. కొంచెం చలిగానే వుంది. ఆవేళ్టి రాత్రి డ్యూటీ బిఫ్‌సోప్‌రీది. ఇతను జపాను దేశీయుడు. వృత్తి రీత్యా శాస్త్రవేత్త. భావూ మాత్రం అతడ్ని 'బుద్ధ' పిలుస్తాడు.

భావూని చూస్తూనే బుద్ధ తత్తరపడ్డాడు. సమాధి తలుపులు తెరుస్తానన్నాడు. **తప్పు** అలా చేయకు, అని భావూ నివారించారు. 'మీరు రోజూ తెరిచే సమయానికే తలుపులు తెరవండి అని స్పష్టంచేశారు.

రోజూ సమాధి తలుపుల్ని ఐదున్నరకి తెరుస్తారు. ఇదొక రివాజు. ఈవేళ నాకోసమని మీ రివాజు తప్పకండి అన్నారు భావూ. పాపం బుద్ధ ఏం చేస్తాడు. 'సరే! మీ ఇష్టం అన్నాడు. మీరొచ్చిన సంగతి జాల్ కాకాకి (జాల్ దస్తూర్) ఇతర ట్రస్టీలకు చెప్తానన్నాడు. ఎందుకు అందర్నీ నిద్దరలేపటం. ఎవ్వరికి చెప్పనక్కర్లేదని భావూ అతని మాటని కొట్టి వేశారు.

**మరి సమాధి తలుపులు తెరిచేవరకు ఏం చేశారు.**

**ఇకపై భావూ మాటల్లోనే వినండి.**

మన్సారీగదిలో అద్దం వుంది. అక్కడికి వెళ్ళి గడ్డం గీసుకొన్నాను. పళ్ళు తోముకున్నాను మన్సారీగది ఎదురుగా వున్న టిన్ షెడ్‌లో బాబా గద్దీ వుందికదా. అక్కడికి వెళ్ళి బాబా దర్శనం చేసుకుకొన్నాను. బాబా కేబిన్‌కి వెళ్ళాను. మండలి సభ్యుడు పాద్రీ కట్టించాడీ క్యాబిన్‌ని 1935లో. అంతా వారం రోజుల్లో ఈ గదిని పాద్రీ ఆరోజుల్లో రెడీచేసేడు. మౌంట్ ఆబూలో బాబా ఏకాంతవాసంలో వుంటున్నారప్పట్లో. బాబా అక్కడ్నుంచి- **"నేను మెహెరాబాద్‌కివస్తున్నాను. అక్కడే ఏకాంతవాసం వుంటాను. వెంటనే ఓ క్యాబిన్ కట్టించమని బాబా కబురు పంపారు. అంతే మహాప్రసాదం అంటూ పాద్రి ఈ క్యాబిన్‌ని కట్టించాడు..**

మౌంట్ అబూ నుంచి బాబా సరాసరి కాబిన్‌కి వెళ్ళారు. అక్కడ ఏకాంతవాసం పూర్తి అయ్యేవరకు వున్నారు. బయటకి రాలేదు. నన్ను ఎవరూ చూడ కూడదన్నారు. మణికీ, మెహెరాకూ మినహాయింపు ఇచ్చారు. క్యాబిన్ దగ్గర బైదుల్ కాపలా కాసేవాడు. పగలు, రాత్రి అదే పని. బాబాకేసి కన్నెత్తి చూసేవాడుకాదు.

క్యాబిన్ బయటకూర్చొని భోజనం చేస్తూంటే, రకరకాల సువాసనలు వుక్కిరిబిక్కిరి చేసేవి. ఆ సువాసనలు అన్నం నుంచి రావటం కాదు. ఎందుకంటే, బైదులుకి అంటూ ఏమీ ప్రత్యేక వంటకాలు వచ్చేవికాదు.

ఎక్కడి నుంచి వస్తున్నాయిా ఈ పరిమళాలు అని ఆశ్చర్య పోయేవాడు. ఆ సువాసనలు అతడ్ని వదిలేవికాదు. దరిమిలా బాబావారి ఆదేశాల ప్రకారం బైదులు మస్తుల అన్వేషణకు వెళ్ళినప్పుడు ఈ సువాసనలు అక్కరకువచ్చాయి.

భూమికలు ఏమిటో తెలియదుకానీ, మస్తుని చూడగాడే గుర్తుపట్టగలశక్తి వచ్చింది. ఏమి సువాసనవచ్చేదో తెలియదు. కానీ ఇదిగో ఇతగాడు మస్తు అనేవాడు. బాబా దగ్గరకు తెచ్చేవాడు. బాబా సంగతి తెలియనిదేముంది. ఆయన పరమానందుడయ్యేవాడు.

బాబాని దర్శించడంపై మెహెరా, మణిలపై ఆంక్షలు లేవని చెప్పాను కదా! ఒక్కోసారి రమ్మని కబురు పంపితే వాళ్ళువచ్చేవారు. క్యాబిన్ బయట నిలబడేవారు. లోపలనుంచి బాబా ఏదో చెప్పేవారు. మౌనంలో వున్నారు కదా అందుకని సంజ్ఞలు చేసేవారు. సంజ్ఞలకి భాష్యం చెప్పేది మణి.

బాబా అప్పట్లో పచ్చి గంగ తప్ప ఏమీ తీసుకోవటంలేదు. ప్రొద్దునే బాబాకి కావాల్సిన నీళ్ళు గదిలో వుంచేవారు. ఈ పని వాలూబాయిది. నీళ్ళు పట్టుకువచ్చి, బాబా తలుపు తెరిచేవరకూ బయట నిలబడేది. కొంచెం తలుపుతెరవగానే, నీళ్ళ బిందె అందించి వెనక్కి వెళ్ళి పోయేది. ఒకరోజున ఏమయింది, వాలూ లోపలికి తొంగిచూసింది.

బాబా ఇంకా తలుపు తెరవలేదు. ఎందుకనో అనుకొంటూ, బాబా కేసిచూసింది. అంతే కంటి చూపు పోయింది. లబో ధిబోమని ఏడుస్తూ అక్కడినుంచి పారిపోయింది. గ్రుడ్డితనం వచ్చిందన్న బాధకంటే, అయ్యో బాబావారి ఆజ్ఞ దాటానే అని కొట్టుకు పోయింది.

బాబా వారి ఏకాంతవాసం నిరాఘాటంగా జరుగుతూనేవుంది. నలభైరోజులు తర్వాత ఆయన క్యాబిన్ బయటకి వచ్చారు. వల్లూభాయిని, మెహెరా, మణి, బాబాతో వల్లూని కనికరించు బాబా అని ప్రార్థించారు. వల్లూని బాబా సన్నిధికి తెచ్చారు. బాబా ఆమె చెక్కిళ్ళని నిమిరారు. అంతే దృష్టి మళ్ళీ వచ్చింది. ఇంత కథ వుంది బాబా క్యాబిన్ వెనుక. అందుకే నేను బాబా క్యాబిన్‌ను దర్శించుకున్నాను.

మెహెరా, మణి, తదితర మండలి సమాధుల దగ్గరకు వెళ్ళి అంజలి ఘటించాను. కేటీ బాబాలో లీనమైనప్పుడు అక్కడ నేను లేను. ఇప్పుడు ఆమె సమాధికూడా రెడీ అయింది. బాబా నామస్మరణలో ధన్యమైన జీవి – కేటి. ఆమె సమాధి ముందు నిలబడ్డాను మౌనంగా.

బాబా తలుపులు మూసేవున్నాయి ఇంకా.సమాధి ముందు నిలబడ్డాను కాసేపు. మౌనమూర్తికి మౌనంగా నివాళులర్పించారు. అమెరికాలో వారందరూ గుర్తుకువచ్చారు. ఎక్కడికి వెళ్లినా బాబా ప్రేమికులే కన్పించారు.





నన్ను కలవడానికి ప్రత్యేకించి వచ్చారు కొందరు. పాపం కొంతమంది కారణాంతరాలవల్ల కలవలేకపోయారు. వీరందరి పేర్లు గుర్తుచేసుకొన్నానొక్కసారి. గడపదగ్గర కూర్చొనే బాబా ప్రార్థనలు చేసాను. నాతో వచ్చిన వారు కూడా ప్రార్థనలు చేసేరు.

ఇంతలో ఐదున్నర అయింది. బుద్ధ తలుపు తీశాడు. ప్రేమతో, భక్తితో సమాధిని శుభ్రంచేసేడు. మీరు లోపలికి రావచ్చు అన్నాడు. వెంటనే మేమందరం సమాధిలో అడుగుపెట్టాము. బాబా దర్శనంతో వొళ్ళు పులకరించింది.

విదేశీ ప్రేమికులు విన్నపాలని బాబా పాదాల దగ్గర వుంచాను. విదేశీ ప్రేమికుల ప్రేమ భారాన్ని ఏం చేయమంటావని బాబాని ప్రశ్నించాను. బాబా జవాబు ఇస్తే కదా. తనకేమీ పట్టనట్లు, వినపడనట్లు వూరుకొండి పోయారు. అయితే నేను వదిలితే కదా. బాబా– నువ్వంటే ఎంతో ప్రేమ వాళ్ళకి అన్నాను. ఆ ప్రేమను మాటలలో చెప్పలేము అన్నాను. వాళ్ళు ఎంతో మంచివాళ్ళంటూ అందరి పేర్లు మళ్ళీ చెప్పాను.

నువ్వూ ఊ.. అంటే చాలు, వాళ్ళు ఏ త్యాగానికైనా వాళ్ళురెడీ అని విన్నవించాను. ఈ ప్రేమని నువ్వే ప్రసాదించావు వాళ్ళకి. వాళ్ళ జీవితము ధన్యమైంది అన్నాను.

ఇంకో మాట కూడా చెప్పాను బాబావారితో. అది ఏమిటీ అంటే, నీ ప్రేమ ప్రసాదం వాళ్ళకి ఎన్నికష్టాలయినా, ఒడుదుడుకులలోనయినా నీ ప్రేమలో వాళ్ళు మునిగి తేలుతూ ఉంటారని అంటూ, బాబావారి ఫోటోకేసి చూశాను.

**నా కళ్ళకి కనబడిన దృశ్యం ఏమిటో తెలుసా? చెబితే ఆశ్చర్యపోతారు.**

**నిజమేనా అని ఎదురు ప్రశ్న వేస్తారు. ఔరా అనీ అంటారు.**

**బాబావారి కళ్ళల్లో నీళ్ళు కనిపించాయి. ఇలా ఎప్పుడూ జరగలేదు. ఇదే మొదటిసారి బాబా కంటి తడి పెదుతుండగా నేను చూడటం. మనందరికోసం బాబా కంటతడి పెదుతున్నారు. బాబా ఎవరో తెలియదు మనలో చాలామందికి. అయినా తానెవరో తెలియని వారికోసం కూడా బాబా మనస్సు ఆర్ద్రమవుతుంది. యావత్తు ప్రపంచం బాబా సన్నిధికి వస్తుంది.**

అయితే ఈవేళ, కాకపోతే, రేపు. యావత్తు సృష్టి భారాన్ని భరిస్తున్నది బాబావారు ఒక్కరే. బాబా ప్రేమ అందరి సొత్తు. బాబావారు ఎవరో తెలిసినా, తెలియకపోయినా, బాబా ప్రేమ ప్రసాదం అందరికి లభిస్తుంది. అందుకనే బాబా ముందు నిలబడి వినమ్రంగా ప్రార్థిస్తుంటే, అమెరికా ప్రేమికులు అందరూ గుర్తుకు వచ్చారు. వారందరిపేర్లు మననం చేసుకొంటూ, వారి ప్రేమ విన్నపాలు వినిపించాను. వారి ప్రేమకి బాబా పొంగిపోయారు. ఆనందంతో కళ్ళ నీళ్ళు వచ్చాయి. మరుపురాని అనుభవం నాకు.

**– మల్లాది రామారావ్, న్యూ ఢిల్లీ**

***– సశేషం . ముగింపు వచ్చే నెల సంచికలో....***

# ప్రార్థనలు - పూజలు

*మూలం: లార్డ్‌మెహెర్* *సేకరణ: బి. వాసుదేవ్‌రావు*

**ధు**లియా (మహారాష్ట్ర) లో బాబా మండలితో మకాము చేసినపుడు, ప్రక్క గదిలో ఒక బ్రాహ్మణ పుజారి ఉండేవాడు. రోజూ ప్రొద్దున మసకలోనే లేచి, వేదం, శ్లోకాలు స్తవాలు, మంత్రాలు పెద్ద ధ్వనులతో పఠించేవాడు. ఇబ్బంది కల్గిస్తున్న ఈ విషయాన్ని మండలివారు బాబా దృష్టికి తెచ్చారు.

ఈ సందర్భంగా, బాబా పూజ ప్రార్థనల గురించి ఈ విధంగా చెప్పారు.

ప్రపంచంలో ప్రతిచోట పూజలు, ప్రార్థనల పేరిట ఎడతెరపిలేని నిరుపయోగమైన ధాంబికము జరుగుతోంది. దీనివల్ల, ఈషణ్మాత్రమైనా లాభం లేదు. ఇందులో యదార్థమైనది ఏమీ లేదు. ఇలా సాధన చేస్తున్నవారికి ఒరిగేదేమి లేదు. ఈ రకమైన అరుపులు ఏమైనా ఫలితాలనిస్తాయా? ఈ విషమమై వీరు ఒక్క క్షణమైన ఆలోచించారా? ఏళ్ళ తరబడి ఈ తతంగము జరుగుతూనే ఉంది. ఇకముందు కూడా జరుగుతూనే ఉంటుంది. యుగ, యుగాలుగా ఈ బ్రాహ్మణులు, మౌల్వీలు, దస్తూర్‌లు మరియు ప్రీస్టులు, ఇలా ప్రార్థనలు వల్లిస్తూనే ఉన్నారు. ఈ పసలేని వ్యర్థపు పనికి డబ్బు ముట్టచెప్పబడుతుంది. పర్యవసానంగా ఎవ్వరు ఎంతమాత్రము ప్రయోజనము పొందరు.

ఇందుకు కారణము, ఎవ్వరు గూడా వీటిని నిజాయితీగ, హృదయపూర్వకంగా, ఆచరించడములేదు. వీరి ప్రార్థనలు నిర్జీవములైన శబ్దతరంగాలు హృదయస్పందనలేని వట్టి కీచురాళ్ల అరపులు, వారి మనస్సు- బుద్ధి- ఏకాగ్రత మరియు ఆలోచనలు, చిత్త చాంచల్యాలు, ఇవన్నీ పనికిమాలిన ప్రహసనాలు. ఒకవేళ ఈ ప్రార్థనలు నిర్మలమైన మనస్సు, పూర్తి నిజాయితో చేస్తే, అవి ఏకంగా భగవంతునికి చేరుతాయి. భగవతునికి కావలసినది నిజాయితీతోకూడిన దాపరికంలేని హృదయం. అర్థం పర్థంలేని బాహ్యా ఆర్భాటం కాదు. ఏ మారుమూల ప్రపంచములో వున్నా ఫరవాలేదు. హృదయాంతరాళాల నుండి భగవంతుడ్ని పిలిస్తే తప్పక పలుకుతాడు. అలా పిలిచేవాడు - పరమపాపి అయినా, హీనుడైన చంఢాలుడైనా భగవంతునికి చెవులకు తక్షణమే చేరుతుంది. ఇంత దగ్గర నుంచి ఆ బ్రాహ్మణపుజారి శబ్దధ్వనులు చేస్తున్నా అవి నా చెవులకు తాకవు. ఆ శబ్దాలు నా హృదయాన్ని స్పృశించాలి. ఏమూలనుండైనా నిజాయితిలేని, ధాంబిక ప్రార్థనలు, నాపైన ఏలాంటి ప్రభావము చూపెట్టదు.

*(ముగింపు వచ్చే నెల సంచికలో....)*





# మౌనం

*రచన - బండవరం రంగనాధస్వామి*

**మౌ**నమా.... మౌనమా....॥2॥
మౌనావతారా.... మేహేర్‌బాబా...॥మౌనమా॥

కృతయుగమ్ములో- మౌనము' వల్లనే
సృష్టి అంతము - సుభిక్షమైనది
త్రేతాయుగమున - మౌనుల రక్షింప
రామచంద్రుడిగ- అవతరించితిని ॥మౌనమా॥

ద్వాపరయుగమున - మౌనము నటియించి
పార్థుని చేతనె- యుద్ధము చేయించి
ధర్మస్థాపనమె- ధరణి చేసితివి
కృష్ణమూర్తిగా- కృపవహించితివి ॥మౌనమా॥

బుద్ధిడిగా 'నియమబద్ధ' జీవితము
మౌనముగా అహింస- నేర్పితువి
ఏసుగశిలువను- ఎక్కినప్పటికి
మౌనముగా బాధ- భరించింతిని ॥మౌనమా॥

కలియుగమందున- మేర్వానుడవై
మౌనముతోనే- మేల్కొల్పితివి
మౌనమే... అర్థం- పరమార్థమ్మని
మౌనమే.. భగవద్- రూపమంటివి ॥మౌనమా॥

## జి. సిగడాం

26.07.09 ఆదివారం అవతార్ మెహెర్‌బాబా జి.సిగడాం కేంద్రం ద్వితీయ వార్షికోత్సవం. అత్యంతవైబవంగా స్థానిక పట్టుశాలీ కళ్యాణమండపంలో జరిగినది. కార్యక్రమాలు ఉదయం 6 గం॥ బాబా చిత్రపటంతో పురవీధులలో ఊరేగింపు 8.30 ని॥ సప్తవర్ణ పతాకావిష్కరించబడినది. ఉ. 9.30 ని॥ నుండి 1.30 వరకు మెహెర్ ప్రేమిక సహవాస్, సంకీర్తనలతోడు బాబా ప్రేమసందేశాలతోను ప్రేమతో జరిగినవి. సంకీర్తనలు శ్రీకాకుళం, సింగు, విజయనగరం పార్వతీరుపం, నరసరావుపేట, రాజాం, చీపురుపల్లి భువనేశ్వర్ ప్రేమికులుపాల్గొనిరి. ముఖ్యవక్తలు. ఎస్.వి.సత్యనారాయణగారు, కె. వెంకట్రావు, పి.వి. రంగప్రసాద్‌గారు ఉపన్యసించిరి. ఈ కార్యక్రమాన్ని, సో॥ కొల్లిరామారావు, విజయనగరం కేంద్రం కార్యదర్శిగారు నిర్వహించిరి. అనంతరం ప్రేమవిందు సుమారు 400 మందిప్రేమికులు పాల్గొన్నారు. ***– డి.ఆర్.కె.గోపాలరావు, అధ్యక్షులు,***

## చల్లపల్లి సెంటర్‌లో

అవతార్ మెహెర్‌బాబా సెంటర్ చల్లపల్లి, కృష్ణాజిల్లా సెంటర్‌లో అధ్యక్షులు శ్రీ పురిమి వెంకట సత్య లక్ష్మీనారాయణరావు ఆధ్వర్యంలో పలు బాబా కార్యక్రమాలు జూలైనెలలో నిర్వహించినట్లు శ్రీ రమణారావు ఒకలేఖలో తెలిపారు.

## మెహెరాబాద్‌లో బస ఏర్పాట్లుకై చిరునామా

**For Reservations to stay in Meher Pilgrim Retreat**
Pilgrim Reservations
Avatar Meher Baba Trust
King's Road, Post Bag 31,
Ahmednagar, MS 414001, INDIA
**Reservations**: (0241) 254-8733
**From outside India:** 91+241-254-8733

**For Reservations to stay in the Hostels or Dharmshala**
**Shri Jal Dastoor**
Avatar Meher Baba Trust
King's Road, Post Bag 31,
Ahmednagar, MS 414001
**cable address**: MEHERBABA, AHMEDNAGAR,
**Phone:** (+91) 241-2548777





## మెహెర్‌బాబా శతకము

***– సామలరాజమల్లయ్య (సిరిసిల్ల)***

సీ॥ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడవై
అవతరించుచు నుందువప్పుడపుడు
సకల లోకములేలు సమ్రాట్టు వై యుండి
భక్త జనులకెల్ల బంటువగుదు
సకల చారాచర సంరక్షకుండవై
సాక్షాత్కరింతువు జగమునందు
ప్రేమైక మూర్తివై ప్రేమ బీజాలను
మా యెదనాటేవు మౌనముగను
అహము దొలగింపజేసి మా కనఘ చరిత!
ఇహపరానంద మొసగుమో మెహెరుబాబ!
మధుర మంజుల మెహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబాబా! చిద్విలాస!

సీ॥ అమనస్క యోగము నందించ జనులకు
నవ్యజీవనయాత్రనడిపినావు
ఏ "సనాతనుడను" ఎరుగుడు మీరంచు
ఎలుగెత్తి చాటిన ఈశ్వరుడవు
బంటును నాప్రియ భక్తవరులకంచు
అభయంబొసంగిన అప్పుడేవు
బోధజేయగనేను భువికి రాలేదంచు
మేల్కొల్పబూనిన మెహెరుడవు
ఈవె! మూర్తీభవించిన ఈశ్వరుడవు
ఈవె! అవతార పురుషుడవిలనుమాకు
మధుర మంజుల మెహన! మౌన భాష!
స్నిగ్ధదరహాస! మెహెరుబాబా! చిద్విలాస!

మామాటలు

# మెహెరస్థాన్‌లో 113వ సహవాస్

## సెప్టెంబరు 13 – ఉదయం 9 నుండి 2 వరకు.

కొవ్వూరు, మెహెరస్థాన్‌లో సెప్టెంబరు 13, రెండవ ఆదివారంనాడు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటలదాకా మెహెర్ ప్రేమిక సహవాస్ విజయవాడ బాబా సెంటర్‌వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డా. ప్రభాకర్ తెలిపారు. గత కొన్నేళ్ళుగా మెహెరస్థాన్‌లో నెలలో ఒకరోజు, ముఖ్యంగా ప్రతి రెండవ ఆదివారం, సమీప బాబా సెంటర్‌ల ఆధ్వర్యంలో బాబా సహవాస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి బాబా ప్రేమికులందరికీ తెలుసు. ఆ క్రమంలో ఈ సహవాస్ 113వ సహవాస్ అని డా. ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఏ.వి. రాఘవులు, శ్రీ విజయసారధి తదితరులు పాల్గొంటున్నారు.

## విజయవాడలో మెహెరుని సంకీర్తనలు

శ్రీ మేడిశెట్టి అమ్మాజిగారి మధుర స్మృతులతో, విజయవాడలోని రైల్వే కమ్యూనిటీ హాలులో ఆగష్టు 13, గురువారం శ్రీ మల్లిక్ బృందంతో మెహెర్‌బాబా సంకీర్తనలు నిర్వహిస్తున్నట్లు శ్రీ మేడిశెట్టి వీర వెంకట సుబ్బారావు ఆహ్వానం పంపారు.

## మెహెర్ రాగసుధ

మెహెర్ రాగసుధ – పాటల సిడిలు చాలా బాగున్నాయి. మొత్తం పది పాటలున్న ఈ సీడి ప్రతి బాబా ప్రేమికుని ఇంట్లో వుండితీరాల్సిందే. గీతాల రచన, కూర్పు శ్రీ సి.వై.చింతామణి సమకూర్చారు.

పాటలు వీనులవిందుగా వున్నాయి. చక్కని సాహిత్యం, భావసారూప్యతతో రాగతాళయుక్తంగా, సంగీతభరితంగా ఉన్నాయి. కళాప్రవీణ శ్రీ బండారు చిట్టిబాబు సంగీత దర్శకత్వం వహించారు. బి. ఎ. నారాయణ, పవన్, వి.యస్. భారతి, ఎ. మెహెర్ భాను, యమ్. రమ, యమ్. అరుణ భక్తితో, ఆర్తితో ఆలాపించిన మెహెర్ రాగసుధ సి.డి లను కావల్సినవారు శ్రీ చింతామణి,70 శ్రీనివాస నగర్, సన్ స్కూలు వెనుక, విజయనగరం– 535 002,ఫోన్ – 94419 09847 నుండి పొందవచ్చు.





# మెహెరాబాద్‌లో ఆంధ్రా భవన్

మెహెరాబాద్‌లో ఆంధ్రులకోసం ప్రత్యేకంగా నిర్మించుకున్న ఆంధ్రా రెస్టు హౌసులో ప్రస్తుతం ఓ 50 మందికి మాత్రమే భోజన, వసతి సౌకర్యకల్పనకు వీలుంది. రానున్న రోజుల్లో నూరుమందికి పైగా వసతి సౌకర్యకల్పనలో భాగంగా చేపట్టిన పలు నిర్మాణపు పనులకు బాబా ప్రేమికులు చురుకుగా పాల్గొని సహకరించాలని కార్యదర్శి శ్రీ వై.యస్.రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విరాళాలు నగదు లేదా వస్తు రూపంలో స్వీకరిస్తామని శ్రీ రావు తెలిపారు.

కాగా, శాశ్వత సభ్యత్వం రూ. 25 వేలు చెల్లించినవారికి రెస్టుహౌసులో వసతి కల్పనలో ప్రాధాన్యత కల్పిస్తామని శ్రీ రావు తెలిపారు.

మొదటి అంతస్తు నిర్మాణపు పనులు చేపట్టాలంటే సుమారు 15 లక్షల రూపాయలు అవసరమౌతాయన్నారు. రెండవ అంతస్తులో అన్ని సౌకర్యాలతోగల సింగల్ రూంల నిర్మాణం దాతల పేరుమీద చేపట్టాలని ప్రతిపాదించినామన్నారు. ఇందుకు 8 గదుల నిర్మాణానికి వీలుందని, ఒక్కొక్క గదికోసం కనీసంగా రూ. 3 లక్షలు విరాళంగా అందించవల్సివుంటుందని శ్రీ రావు తెలిపారు.

ఈ గదులు దాతలు మెహెరాబాద్‌కు వెళ్ళినప్పుడు వారికి తప్పనిసరిగా ఇచ్చే వీలుంటుంది. బాబా ప్రేమికులకు ఇదొక చక్కని అవతారుడు కల్పించిన అవకాశంగా భావించాలన్నారు..

ఆంధ్రుల రెస్టు హౌసును మనందరి భవనంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకోవడంలో, మన రాబోయే తరానికి ఓ కానుకగా అందించేలా ప్రతి ఒక్క బాబా ప్రేమికుడూ ఆలోచనచేయాలని, అందుకు ఆర్థికంగా సహకరించాలని శ్రీ వై.యస్. రావు (ఫోన్ – 09848111671 , 0241–2548937) ఒక ప్రకటనలో కోరారు.

## ఆంధ్రా రెస్ట్‌హౌస్, మెహెరాబాద్

**ఫోన్: 0241- 2548544**

**ఆంధ్రా రెస్ట్‌హౌస్, మెహెరాబాద్‌లో భోజన వసతిలకోసం రోజు మొత్తానికి రూ. 70 /– చొప్పున వసూలు చేయాలని నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మొత్తంలో – భోజనం (లంచ్ & డిన్నర్), టీ (ఉ. 6–6.30), తిరిగి బ్రేక్‌ఫాస్ట్ & టీ (ఉ.8–9) లభిస్తాయి.**

# బాటసారులు

**చా**చా రాగానే బాబా ఆయన మండలి అతనిని స్నానం చేయించే ఉద్యమమందు నిమగ్నులయిరి. ఆ పని గావించుటకు ముందుగా అతని దుస్తులు శరీరము నుండియు టోపీ తలనుండియు తీయుట అవసరమయినది. అవి సంవత్సరాల తరబడి ఉన్నందువలన ఇదివరలో చెప్పినట్లు టీ, ఆహారము, ఇత్యాదులచే తడిసి, ఎండి గట్టిపడి, దేహమునకు అతుక్కుపోయినందువలన ఇంకోవిధముగా రానందువలన, నెమ్మదిగా కత్తిరించి తీయవలసివచ్చినది.

ఆ రోజున మొదటిసారిగా అతనిని స్నానం చేయించినందువలన చాచా గత ముప్పది సంతవ్సరములలోనూ పొందని ఒక అద్వితీయమైన అనుభవం పొందెను. అదే అతని ఆఖరు స్నానంకూడా అయినది. సతారాలో 1947లో ఉన్నప్పుడు కూడా చాచా స్నానం చేయుటకు నిరాకరించెను. అంతకుముందుగాని, తరువాతగాని అతనిని ఎవ్వరున్నూ స్నానం చేయించినట్లు నమ్మకంలేదు. స్నానం అయినతరువాత ఒక కొత్త కఫ్నీని అతనిని ధరింపజేసిరి. అప్పుడు అతను బాబాను ప్రత్యేకమైన ఒక శాకముతో కూర కొంత జొన్నరొట్టె కావలెనని అడిగెను. అవి తీసికొని రాబడగా బాబా స్వయముగా ఆయనచేతులతో తినిపించెను. భోజనముకాగానే చాచా ఒక టాంగా కావలెనని అడిగెను. బండి రాగానే అతను అందులో ఎక్కి కూర్చొని బాబాను తనప్రక్కను కూర్చొనమనెను. ఇద్దరూ బయలుదేరిరి. టాంగాతోలేవానికి చాచా తారాగడ్‌కు పోనిమ్మని ఆజ్ఞ యిచ్చెను. ఈ సనాతన దుర్గమునకు అంతదూరం చాచాతో వెళ్ళుట యిష్టములేక బాబా అతనిని అతని గదిలో వదలివేసెను.

ఈ ప్రథమ సమాగమానంతరము రెండువారములవరకు ప్రతిరాత్రి బాబా తెల్లవారు ఝామున 3.30 గంటలకు లేచి చీకటిలో నిర్జనములగు వీధులలోనుండి చాచా గదికి వెళ్ళుచుండెను. అట్లువెళ్ళి చాచావద్ద ఏకాంతముగా ఒక గంటసేపు కూర్చొని వెళ్ళుచుండెను. పగలు జనసమూహము లెక్కువగా నుండుటచే ఏకాంతమున కభ్యంతరము కలుగును గాన రాత్రివేళ ఈ విధముగా బాబా వెళ్ళవలసివచ్చెను.

1939వ సంవత్సరం ఫిబ్రవరిలో మొదట బాబాను కలుసుకొన్నది లగాయతు 1947వ సంవత్సరములో చాచా సతారానికి వచ్చినంతవరకు ఆమధ్య కాలములో చాచాను చూచుటకు బాబా అనేకమారులు వెళ్ళి, అతనితో ఒంటరిగా కూర్చుండియుండిరి. ఈ సాంగత్యముల తేదీల వివరములు కావలెనంటే పాఠకులు అనుబంధములో "అజ్మీరు" క్రింద చూడవలయును.

విమర్శనాత్మకమైన మనసులుగల చదువరులు దర్గంధ భూయిష్టముగానున్న చాచా





యొక్క గదిని బాబా యెందుకు పరిశుభ్రము చేయించలేని ఆశ్చర్యపడవచ్చు. బాబా అనేక పర్యాయములు అతని మండలివారిచేత చాచా గదిని శుభ్రపరపించుటకు ప్రయత్నము చేసెను. కాని చాచా ఆపని చేయనివ్వక ఎప్పటికప్పుడే వారిని తిరుగ గొట్టుచుండెను. ఇదేప్రకారము 1947వ సంవత్సరములో సతారాలో బాబా ఉన్నప్పుడు అతని దుస్తులను మార్చింపజూడగా ఎంత మురికి ఉన్నప్పటికి అవి వదలివేయుటకు చాచా ఇచ్చగించలేదు. అప్పుడు మస్తులయొద్ద చిరకాలమునుంచి ఉన్న బట్టలు, ఇతర చిల్లర సామగ్రి కొంత ప్రత్యేక అంతరంగిక విశిష్టతకలిగి ఉంటవని బాబా వివరించి చెప్పిరి. ఈ కారణమువలనే ఆ మస్తులు ఎవ్వరిమాట వినక వాటికి అంటి పెట్టుకొనియుందురు.

జూలై 1943లో చాచాను కలుసుకొనుటకై బాబా అజ్మీరు వెళ్ళినప్పుడు చాచాకు విరివిగా టీ తెచ్చియిచ్చుటకు బ్రహ్మాండమైన ఏర్పాటు గావించెను. మామూలు ప్రకారం చాచా గదికి బాబా రాత్రి బాగా ప్రొద్దుపోయిన తరువాత వెళ్ళెను. పగటిపూట చాచాగది ప్రక్కనుంచి ప్రజలు తండోప తండములుగా వెళ్ళుచుందురు. రాత్రులు జనసంచారమే వుండదు. నూరు కప్పులు పట్టే ఒక కళాయినిండా 'టీ' పోయించి తీసికొందుకు దానికొక కుళాయికూడా పెట్టించి తెప్పించెను.

కణకణలాడే నిప్పుబొగ్గులు వొక కుంపట్లో వేయించి ఆ గదిలో ఒకమూల పెట్టించి దానిమీద యీ కళాయి పెట్టించెను. ఈ టీ కళాయి దగ్గరలో పెట్టించుటకు కారణం చాచా టీ కావలెనప్పుడల్లా బయటకు పోనక్కరలేకుండా అక్కడికక్కడే కుళాయి త్రిప్పి టీ కప్పులో పోసి బాబా చాచాకి ఇస్తూంటే అతని మనోభావము అనుకూలంగా బాబా పనికి కావలసిన రీతిగా వుండుననే ఉద్దేశ్యము. సాధారణంగా ప్రతి పది నిమిషాలకు చాచా టీ అడుగుచునే యుండును. మహమ్మదు యుదంతము ఈ అద్యాయ ప్రారంభంలో చెప్పినప్పుడు బాబా మస్తులయొక్క ఎట్టి స్వల్ప వాంఛలనైనను వెంటనే తీర్చవలెనని నొక్కి చెప్పుచుండిరని వ్రాక్రుచ్చియుంటిని. అట్లు జరగనప్పుడు సామరస్యభావముతోనున్న ఆ మస్తు తన కోరిక నెరవేర్చలేదని చిరాకుపడును దానితో తత్కాల సంభంధమునకు భంగము వాటిల్లును. చిన్న పిల్లలవలెనే మస్తులకుకూడా ఏమీ అర్థంలేని దానిమీద మోజు వుండును. దానికి ఏదయినా అడ్డు తగిలేసరికి వారు తలక్రిందులౌదురు. ఈసారి మాత్రము ఎదురుగా ఒక పెద్ద గంగాళం అంత టీ కళాయి చూచి అనుకున్నదానికి వ్యతిరేకంగా బాబా అక్కడ కూర్చున్న రెండు గంటల సేపట్లో రెండు మూడు మారులే చాచా టీ కావలెనని అడిగెను. బాబా మౌనంగా తన పని నెరవేర్చుకొని బయటికివచ్చి మిగిలిన 97.98 కప్పుల టీ ఆ రాత్రి అప్పటికింకా ఖ్వాజా మోయినుద్దీన్ ఛిష్తీ దర్గా దర్శనార్థమై వచ్చుచు పోవుచున్న యాత్రికులకు ఉచితముగా పంచిపెట్టమని ఆజ్ఞ యిచ్చెను. ***(సశేషం)***

# మౌనమె నీ దివ్య సంభాషణం

*-సి.వై. చింతామణి, విజయనగరం*
*రాగం - చక్రవాకం, నాటక ప్రియ*

**మౌ**నమె నీ దివ్య సంభాషణం
మౌనమునకు ఆది నిశ్శబ్ధము
మౌన జనితము ఆది ఓంకారము
నిశ్శబ్దుడవు నీవు మేహేరుబాబా- మౌనవతార- మేహేరుబాబా

గతమున చేసిన బోధలు మరచి మనుజులు మాయను మగ్గినవేళ
మత బోధనలు పరిహాసములై విద్వేషములే రగిలిన వేళ
మత పరమార్థము విశదము చేయగ అవతరించితివ మేహేరుబాబా

నిశ్శబ్ధములో జనియించిన ధ్వని నిశ్శబ్ధమునే చేరుటలేదా
వాక్కులకే పరవాక్యంబగు అదినాదమును ఆలించుటకు
శబ్ధమంతయు నీ మౌనములో ముంచివేయమని నీవనలేదా

సత్య బోధనలు మౌనములోనే అందిపబడి పొందబడునని
అంతర్గతమగు మౌనములోనే సత్యదర్శనము సాధ్యమని
అంతరంగమున నిను ప్రేమించి జీవిత గమ్యము చేరమంటివి

భాషల కందని భావములకు నీ మౌనమె కాదా మాధ్యమం
అంతరంగమున నీ అనుభూతులు మము మరపించే సాధనం
పంచాక్షరి నీపావన నామం, నిర్మల సహితం, కర్మవిమోచం





# జీవిత సభ్యత్వం

## 2009 జూన్- జూలై నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1 | జూలై 09 | జి. పద్మావతి, కదిరి | రు. 500.00 |
| 2. | జూలై 09 | ఎ. రాజేశ్వరరెడ్డి, హైదరాబాద్ | రు. 1000.00 |
| 3. | జూలై 09 | ఎన్. నరసింహా స్వామి, జమ్మికుంట, కరీంనగర్ | రు. 500.00 |
| 4. | జూలై 09 | ఆర్. మెహెర్‌లీలా, హైదరాబాద్ | రు. 1000.00 |
| 5. | జూలై 09 | ఐ. కోటేశ్వరరావు, కావలి, | రు. 500.00 |
| 6. | జూలై 09 | సి. హెచ్. కుమారస్వామి, కె.వి.పోడు, మల్కిపురం | రు. 1000.00 |
| 7. | జూలై 09 | కె. సూర్యనారాయణ మూర్తి, మల్కిపూరం | రు. 1000.00 |
| | | **మొత్తం** | **రు. 5,500.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు)
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. వార్షిక సభ్యత్వం రూ.100/-
4. మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది.
5. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.
   మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు.

**మా అడ్రస్:**

**ఎడిటర్,**
**మెహెర్‌బాబా,**
**గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్,**
**యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ,**
**సికింద్రాబాద్-500 087,**
**ఫోన్: 99595-53218.**